27.	327	యీ. సుబ్బరాయుడు, నడిపి పుల్లయ్య బాల పుల్లయ్య సాదు సంజీవరెడ్డి, జె సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి	4-89	ఇనాంపుంజి
28.	328	అడ్డగాళ్ల సుంకన్న, యినుకొండ పుల్లయ్య	3.63	డిటో
29	329	వై. శేషయ్య, యినుకొండ పుల్లన్న, రేగటి నాగిరెడ్డి	2-22	డిటో
30.	3 0	శ్రీ నీలకంఠేశ్వరస్వామి, నీలశెట్టి తిమ్మప్ప, శంకరయ్య	2-10	డిటో
31.	331	యు. ఎరికెలయ్య, వై. రామసుబ్బయ్య, డి.వెంకటరెడ్డి మల్లుబాషు	12-14	డిటో
32.	332/1	మూల బాలన్న, జే. సుబ్బారెడ్డి, చిన్న వీరయ్య, మాబుసాబ్ గారి వుశేని.	2-85	డిటో
33.	332/2ఎ	నర్ల పులారెడ్డి జె. సుబ్బారెడ్డి వీరయ్య	1-84	సర్కారుపుంజి
34.	332/2బి	ఎ. నాగన్న. భోగం ముట్టాసాని, నాగిరెడ్డి, అలా నాగన్న	1-59	డిటో
35.	333	యల్లన్న, కోడు చిన్నక్క, బాతుల పక్కిర రెడ్డి, చిన్న సుబ్బారెడ్డి	1-22	డిటో
36.	334	బాల సుబ్బయ్య, ఎలిశెట్టి వెంకట సుబ్బయ్య, శేషయ్య చిన్న సుబ్బరాయుడు.	2-08	డిటో
37.	335	జే. చిన్నసుబ్బారెడ్డి, మల్లు రామిరెడ్డి, జింకల సుబ్బారెడ్డి	2.41	డిటో
38.	336	జె. సుబ్బారెడ్డి, నాగిరెడ్డి, వెంకటన్న రామిరెడ్డి, చిన్న సుబ్బన్న.	3-64	డిటో
39.	337	పాణ్యం యల్లారెడ్డి, లక్ష్మయ్య	6-78	డిటో
40.	338	అడ్డగాల పుల్లయ్య, బాలిశెట్టి, రామ సుబ్బారెడ్డి, పెద్ద నాగిరెడ్డి, యినుకొండ పుల్లయ్య, జె. నాగిరెడ్డి, జె. నాగిరెడ్డి, బాల సుబ్బయ్య, రామ సుబ్బయ్య	18-11	ఇనాంపుంజి (ఒక వడి పోయిన గుండ్రని బావి)
41.	339	జే. సుబ్బారెడ్డి, పల్లె తిమ్మారెడ్డి భార్య సుబ్బమ్మ, చిన్న సుబ్బన్న	6-77	సర్కారుపుంజి
42.	340	జె. వెంకట సుబ్బమ్మ. పెద్ద పాపన్న	0-96	డిటో
43.	341	శ్రీ సుంకుల ప్రమేశ్వర దేవత ఇనాం, సుంకన్న	1-89	ఇనాంపుంజి
44.	342	పాణ్యం ఎల్లారెడ్డి, రామిరెడ్డి	2-86	సర్కారుపుంజి
45.	343	వీ. తిమ్మప్ప, బోదెందిన్నె నాగిరెడ్డి శివారెడ్డి.	0-36	ఇనాంపుంజి
46.	345	వీ. తిమ్మప్ప, వెంకటరెడ్డి, పుల్లారెడ్డి, శివారెడ్డి, బి. నాగిరెడ్డి, సాలె వెంకటమ్మ, చిన్న మల్లప్ప, తలారి చిన్నయల్లగాడు, మద్దులేటి	0-70	ఇనాంపుంజి
47.	346	శ్రీ సుంకుల ప్రమేశ్వరిదేవత ఇనాం యినుకొండపుల్లయ్య, సుబ్బన్న. కొసుంకన్న	3-80	డిటో
48.	347	సంజరాయుడు, కట్టుబడి బిరాంసాబ్ మల్లాపెద్ద తాయిబి	2-92	డిటో
49.	348/2	సయిదు పుల్లన్న	1-93	సర్కారుపుంజి
50.	349	అర్. శేషమ్మగారి సుబ్బారెడ్డి. చిన్న సుబ్బారెడ్డి	3-94	డిటో
51.	350	మూలనాగిరెడ్డి, మూలబన్నురెడ్డి, చిన్న రామస్వామి బాలుడు, నారాయణరెడ్డి	3-71	డిటో
52.	351	జె. సుబ్బారెడ్డి, అర్. నాగిరెడ్డి, జే. పెద్ద సుబ్బారెడ్డి. మై.గా.తల్లి నారమ్మ	2-78	ఇనాంపుంజి
53.	352	పాణ్యం యల్లారెడ్డి, మొహమ్మసాబ్, జె పెద్ద సుబ్బారెడ్డి	2-55	డిటో
54.	353	పాణ్యం యల్లారెడ్డి	4-88	సర్కారుపుంజి
55.	354	తంబల్ల చిన్నస్వామి, అర్. వెంకటరెడ్డి. ఈశ్వరరెడ్డి మై.గా. తల్లి శేషమ్మ శంకరమ్మ	2-14	డిటో
56.	355	జె చిన్ననాగిరెడ్డి, జె. రామసుబ్బారెడ్డి	1-90	డిటో
57.	356	బి పెద్దన్న, చిన్ననాగిరెడ్డి, వెంకన్న రామిరెడ్డి	3 84	డిటో
58.	357	పాణ్యం యల్లారెడ్డి, లక్ష్మమ్మ	1-72	డిటో
59.	358	వీ. బాలవెంగన్న, వెంకట నారాయణ రెడ్డి, చిన్నసుబ్బారెడ్డి. వై. నారాయణ రెడ్డి మల్లారెడ్డి. అర్. నాగిరెడ్డి. పుల్లమ్మ, వెంకటశివారెడ్డి, సుంకిరెడ్డి	9-03	ఇనాంపుంజి
60.	359	బి. చిన్నమ్మ, వెంకటరెడ్డి, శివారెడ్డి పుల్లారెడ్డి, బి. నాగిరెడ్డి, సాలె వెంకటప్ప, చిన్నయల్లప్ప, తలారి చిన్న ఎల్లప్ప. మద్దిలేటి.	1-21	డిటో
61.	360	గుడుమూర్తి, వుసేన్‌గాడు మై.గా. తల్లి సాలమ్మ, పుప్పరి ఎల్లమ్మ. సుబ్బ గుడవయ్య	3-89	సర్కారుపుంజి
62.	362	యల్లారెడ్డి మై.గా. తల్లి వెంగమ్మ. లక్ష్మమ్మ	2.69	డిటో
63.	363	డి. శివరామిరెడ్డి, డి. మల్లారెడ్డి భార్య మంగమ్మ. తలారి బాలఅంకడు	2-77	డిటో
64.	364	గుడుమూర్తి. వుసేన్‌గాడు మై. గా. తల్లి సాలమ్మ, పుప్పరి ఎల్లమ్మ	3-07	డిటో
65.	365	అడ్డగాల్ల పుల్లన్న. కమ్మరి సుబ్బయ్య. అర్. సుంకిరెడ్డి. అడ్డగాల్ల నందయ్య, మన్నెసాబ్ గారి చిన్న హుశేని	4-81	డిటో
66.	366	అడ్డగాల్ల పుల్లన్న, అర్. సుంకిరెడ్డి	4-56	డిటో
67.	367	శివపూజ పుల్లన్న	4.29	ఇనాంపుంజి
68.	368	వై. శేషయ్య. అర్. పెద్ద సుబ్బారెడ్డి శివారెడ్డి	9-86	సర్కారుపుంజి
69.	369	టి. పంజన్న, వుశేని, అర్. నాగిరెడ్డి అడ్డగాల్ల నందయ్య. మన్నెసాబ్‌గారి చిన్నవుశేని	3-10	డిటో
70.	370	సుబ్బరాయయ్య. వై. వెంకట సుబ్బయ్య. బాలసుబ్బయ్య, శేషయ్య సుబ్బరాయుడు	4-00	ఇనాంపుంజి
71.	371	నాగేశ్వరరెడ్డి, బి. నాగిరెడ్డి. కర్నం రామయ్య	4-31	సర్కారుపుంజి
72.	373	చిన్నసుబ్బారెడ్డి

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధననామ సం. వైశాఖ బ. దశమి : మంగళవారం

1985 వ సం. మే 14 మంగళవారం బ. దశమి : వ. 2-53. పూ. భా. : రా 9-50. వర్జ్యం : లేదు.

1985 వ సం. మే 15 బుధవారం బ. ఏకాదశి : సా. 5-15 ఉ.భా రా: 12-19 వర్జ్యం : వ. 1-37 మొదలు 10-25 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. వైశాఖ బ. దశమి : మంగళవారం

హత్యాకాండ

భారతదేశం రాజధానిలోనే సిక్కు దౌర్జన్యవాదులు పెద్ద ఎత్తున హత్యలు చేస్తున్నారు. ఇక్కడ బాంబు ప్రేలుడు వగైరాల ద్వారా నలభై మందికి పైగా మరణించారు. ఉత్తరాది రాష్ట్రాలలో మొత్తం మీద ఎనభైమంది దాకా తమ ప్రాణాలు కోల్పోయినట్టు వార్తలు తెలుపుతున్నాయి. ఈ హత్యలు యించుమించు అందరికీ ఆశ్చర్యాన్నీ, విషాదాన్నీ కలిగిస్తున్నాయి. రాష్ట్రపతి, దేశీయాంగమంత్రి తగిన ప్రకటనలు చేశారు. అకాలీ నాయకుడు శ్రీ బాదల్, ఆయన తోటి నాయకులు వీటిని ఖండించారు. అకాలీల నాయకుడు కావటానికి ప్రయత్నించిన సంత్ హర్‌చంద్ సింగ్ లోంగోవాల ఆ పార్టీలో పదవులన్నింటినీ వదులుకుంటున్నట్లు వెల్లడించారు. కి. శే. జర్నయిల్‌సింగ్ భింద్రన్‌వాలె తండ్రి శ్రీ జోగిందర్‌సింగ్ కూడా ఈ హత్యలని ఖండించారు. కాని వాటి వెనుక ప్రభుత్వం వారి కుట్రలు వున్నట్లు మాట్లాడారు. భారతదేశంలో చనిపోయిన ప్రముఖులదగ్గిర బంధువులు "పైకి రావటం" జరుగుతూ వుంటుంది. శ్రీ జోగిందర్ సింగ్ వయస్సు ఎనభై పైనే వుంటుంది. ఆయన తమ కుమారుడు భింద్రన్‌వాలె పేరుని ఆధారంగా చేసుకొని అకాలీ నాయకుడు కావాలని చూస్తున్నారని తెలుస్తూనేవుంది. ప్రస్తుతానికి ఆయన హత్యలని ఖండించి నప్పటికీ శ్రీ జోగిందర్‌సింగ్ వంటివారి మాటలకి ఎక్కువ విలువ ఇవ్వటం కష్టం. ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధి తమ ధోరణిని హఠాత్తుగా మార్చుకొని అకాలీలకి అన్నిరకాల అవకాశాలు ఇవ్వటం మొదలుపెట్టారు. ఆయన విధానం విఫలమయినదనే అనిపిస్తుంది. కాని దౌర్జన్య వాదులకి సిక్కులలో అధిక సంఖ్యాకుల మద్దతు లేదన్న సంగతిని మరిచిపోకూడదు. ఇప్పుడు ప్రభుత్వంవారు చెయ్యవలసింది ఒక్కటే - దౌర్జన్యవాదుల స్థావరాలు ఎక్కడ వున్నాయో తెలుసుకొని వాటిమీద దాడులు జరపటం. నిజానికి "ఆపరేషన్ బ్లూస్టార్" ఇటువంటి దాడులలో ఒకటి మాత్రమే అవవచ్చు. అమృతసర్ బంగారుగుడిని అపవిత్రం చేసినవారు దౌర్జన్యవాదులు. సిక్కుమతం హింసని బలపరచదని తాము ఏదో ఒక సత్యాన్ని కనిపెట్టినట్లు కొందరు సిక్కు నాయకులు అంటున్నారు. భారతదేశం ఒక లౌకిక రాజ్యం. ఇక్కడ ఏ మతానికి చెందిన వారు అక్రమంగా ప్రవర్తించినా ప్రభుత్వంవారు తగిన చర్యలు తీసుకోక తప్పదు.

శివసేన గెలుపు

బొంబాయి మున్సిపల్ ఎన్నికలలో శివసేన గెలవటం చాలామందికే ఆశ్చర్యం కలిగించింది. బొంబాయి మహానగరంలో మరాఠీ మాతృభాష కానివారి ప్రాబల్యం మొత్తంమీద తక్కువే అనాలి. (ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో తెలుగుకి తగిన స్థానం లేకపోవటం ఈ సందర్భంలో గుర్తు చేసుకోవచ్చు. ఉదాహరణకి మద్రాసు విమానాశ్రయంలో తమిళంలో ప్రకటనలు చెప్పబడుతూ వుంటే ఇక్కడ తెలుగులో ప్రకటనలు చెప్పబడటంలేదు. సుమారు పదహారు సంవత్సరాల కింద చెలరేగిన ఒక ప్రాంతీయ ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ రాజధానిలో వెలువడిన కొన్ని వింత ధోరణులని కూడా ఈ సందర్భంలో జ్ఞాపకం చేసుకోవచ్చు.) శివసేన నాయకుడు శ్రీ బాలథాకరె ఇటీవలే బొంబాయిలోకి మహారాష్ట్రికి చెందనివారు రావటం మితిమీరి పోయిందని సూచించే ఒక ప్రకటన చేశారు. ఇటువంటి వైఖరి ప్రదర్శించే వారందరూ అంతగా విమర్శించబడటం లేదు. శ్రీ థాకరె భాషని గురించి మాట్లాడుతూ వుంటే అకాలీ నాయకులు మతాన్నే ఆధారం చేసుకొని మాట్లాడుతున్నారు. తమిళనాడులో అధికారంలో వున్నవారు ఒకప్పుడు అపసరణాన్ని బలపరిచేవారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలుగువారి ఆత్మగౌరవాన్ని గురించి ఎన్నో రకాల మాటలు వినపడుతున్నాయి. ప్రాంతీయాభిమానాలకి ఎప్పుడూ కొదవ వుండదు. అయితే, ఈ రకం ప్రాంతీయాభిమానాన్ని బలపరిచే ప్రచారం నిజంగా ఎన్నికలలో ఎంత దాకా పని చేస్తూ వుంటుంది ? భారతదేశంలో వివాదాల కన్నా నినాదాలని వల్లించే వారికే ఎక్కువ గుర్తింపు వుంటుందనటంలో సందేహంలేదు. తమిళ ప్రాంతపు ద్ర.క. వలెనే నేటి శివసేన కొంతకాలం కింద కులాభిమానాన్ని ఆధారం చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు ఈ రాజకీయ పక్షం భాష ప్రాంతం రెండింటినీ లెక్కలోకి తీసుకొంటోంది.

ఎవరు ఎన్ని వ్యాఖ్యలు చేసినప్పటికీ శివసేన గెలుపు ఏ సిద్ధాంతాలనీ నిరూపించటంలేదు. మహారాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) నాయకత్వం తాలూకు పేచీలు ఆ రాజకీయ పక్షం ఓటములకి కారణం అని మాత్రం వూహించవచ్చు. కేంద్రంలో అధికారంలో వుండేవారికి పూర్తిగా విధేయులుగా వుండే పద్ధతిని శ్రీ రాజీవ్‌గాంధీ మార్చగలరని ఆశించాలి.

కేంద్ర, రాష్ట్రసంబంధాలలోమార్పులు

భారత రాజ్యాంగములో సమాఖ్యవిధానమునకు అనుకూలముగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య అధికారవిభజన జరిగింది. రాజ్యాంగక్రమలు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అధికారవిభజనలో అధిక ఆలోచన, విశేషణజరిపి రాజ్యాంగం ఏడవషెడ్యూల్లో అధికార విభజనకు సంబంధించిన జాబితాలను పొందుపరిచాడు. కేంద్ర జాబితాలో 97 అంశాలు. రాష్ట్రజాబితాలో 66 అంశాలు. ఉమ్మడి జాబితాలో 47 అంశాలు. మిగిలినవి అవశిష్టాధికారాలుగా నిర్దేశించాడు. కేంద్రజాబితా. అవశిష్టాధికారాలలో పూర్తిగా కేంద్రమునకు శాసనాధికారాన్ని కల్పించాడు. రాష్ట్రజాబితా అంశాలలో రాష్ట్రానకు పూర్తి శాసనాధికారము వుంటుంది. ఉమ్మడిజాబితాలోవున్న అంశాలలో మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా నిర్ణయాలు తీసుకోవలసి ఉన్నప్పటికీ యీ అంశాలలోకూడా కేంద్ర ప్రాబల్యమే అధికరంగా ఉంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు సరియైన అధికారాలు లేవని కేంద్రప్రయోజనాత్మకత్వం వాటిపై వుంటున్నదని దీనిలో రాష్ట్రాల స్వపరిపాలనకు అవకాశములేదనే వాదం ఉంది.

శాసనసంబంధమైన విషయములో దేశ పరిపాలనకు సంబంధించిన కీలకమైన అన్ని అంశాలు కేంద్ర జాబితాలో చేర్చి, వాటిపై సంపూర్ణమైన శాసనాధికారము కేంద్రమునకేయిచ్చారు రాజ్యసభలో మూడింట రెండువంతుల మెజారిటీతో రాష్ట్ర జాబితాలోని ఏ పాలనాంశముపైనైనా పార్లమెంటు శాసనము చేయాలని తీర్మానించినప్పుడు. (24 9 రాజ్యాంగప్రకరణ ప్రకారము) ఒక ఏడాదివరకు కేంద్రశాసన నిర్మాణశాఖ ఆ అంశముపై శాసనముచేసే అధికారము పొందుతుంది. పార్లమెంటులో రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించేసంస్థ కనుక ఆ సభతీర్మానము మేరకు రాష్ట్ర జాబితాలోని ఏ అంశముపైనైన శాసనము చేయుట సమాఖ్యపరిరక్షణకు అనుగుణంగావుంటుంది.

భారత రాజ్యాంగప్రకరణము 251 ప్రకారం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వశాసనాలలో ఘర్షణ ఏర్పడినప్పుడు కేంద్రఅభిప్రాయమే చెల్లుతుందనేనిర్ణయము కూడా సమంజసము అవుతుంది.

భారత రాజ్యాంగములో కేంద్ర-రాష్ట్ర పరిపాలన సంబంధాలు నిర్దేశించటములో, "భిన్నత్వంలో ఏకత్వము"సాధించే లక్ష్యంతో కేంద్ర కార్యనిర్వహణ వర్గానికి, రాష్ట్ర కార్యనిర్వహణవర్గం అనుగుణంగా ఉండేరీతిగా ఏర్పాటు జరిగింది. మంత్రివర్గాన్ని రద్దు చేయటంలో గవర్నర్ల విచక్షణాధికారముపై ఇటీవల కొన్ని రాజకీయపక్షాలు వ్యతిరేకతను వ్యక్తపరచినవి. రాష్ట్ర కార్యనిర్వాహకవర్గ నిర్మాణముపిషయంలోగాని, మంత్రివర్గం రద్దుపిషయంలోగాని గవర్నర్లకు విచక్షణాధికారం ఉండరాదు. రాష్ట్ర మంత్రివర్గం పట్ల శాసన సభ విశ్వాసము గవర్నర్ల ఊహపైన, లేదా స్వయం నిర్ణయాధికారముపై ఆధారపడి ఉండరాదు. రాష్ట్ర మంత్రివర్గంపై విశ్వాసము ఒక రాష్ట్ర విధాన సభముఖంగా నిర్ణయించిన తరువాతనే గవర్నర్లు మంత్రివర్గం విషయంలో తగిననిర్ణయం తీసుకోవాల్సివుంది. ఈ సంగతిని రాజమన్నారు కమిటీ పరిపాలనసంస్కరణ సంఘంకూడా సిఫారసు చేసినవి. దేశ ఉన్నతోద్యోగ వ్యవస్థకుచెందిన ఐ.ఎ.ఎస్. ఐ.పి.ఎస్.

తెంబూరు లక్ష్మన్నాయుడు.

ఉద్యోగస్థుల ఎసోసియేషన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ద్వారా కేంద్రప్రభుత్వం చేస్తే రాష్ట్ర ప్రభుత్వ పాలనకు నియమిస్తారు. ఈ అధికారాలు సర్వీసులు జాతీయ సమైక్యతకు తోడ్పడతాయి.

కేంద్ర-రాష్ట్రప్రభుత్వాలు తమ ఆర్థికసంబంధాల విషయములో ఇటీవలకాలములో పరస్పరం విమర్శించుకునే పరిస్థితిఏర్పడింది కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు మధ్య ఆర్థికవనరుల పంపిణీగురించి ముందు చూపుతో కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర ఆర్థికవనరులలో పాలభాగము తిరిగి స్థానికసంస్థలకు ఆర్థికవనరులుగా కేటాయించడం వలన రాష్ట్రాలకు కేటాయించే ఆర్థికవనరులు వాటి ఆర్థిక స్వయం సమృద్ధికి చాలకున్నవి.

రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక స్వయంసమృద్ధిని సమకూర్చడం కేంద్రప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అందుచేత కేంద్రం నిర్బంధపూర్వకముగా అన్ని రాష్ట్రాలకు కొన్ని గ్రాంటులు మంజూరుచేసే ఏర్పాటు కూడ ప్రణాళికబద్ధమైన గ్రాంట్లుద్వారా ఉంది. ప్రణాళికేతరగ్రాంట్లు మంజూరు విషయంలో- కేంద్రప్రభుత్వానికి విచక్షణాధికారం వుంటుంది. ఈ పరిస్థితులలో కేంద్రం పక్షపాతవైఖరి చూపే అవకాశముంది. భారతరాజ్యాంగ 281 ప్రకరణప్రకారం కేంద్రము రాష్ట్రాలకు గాంట్లు మంజూరుచేయటానికి నిష్పక్షిపాతం హేరుబద్ధమైన సూచనలు కల్పించుటకు "ఆర్థిక సంఘం" ఏర్పడినది. కాని- ఈ ఆర్థికసంఘం సూచనలు సలహాలు మాత్రమేగాని, కేంద్రప్రభుత్వానికి నిర్బంధాలుకావు.

భారతదేశము అభివృద్ధిచెందుతున్న దేశాలలో ఒకటి అయినందువల్ల కేంద్ర-రాష్ట్ర ఆర్థిక సంబంధాలలో నిర్మాణాత్మకమార్పులు అవసరము శ్రేయోరాజ్యంలో అనేకసంక్షేమపథకాలు రాష్ట్రప్రభుత్వాలచే నిర్వహింపబడుచున్నవి. ప్రణాళికాబద్ధలిలో ప్రతిస్థాయిలోను పాలనావశ్యకత అధికం. అందుకు తగినరీతిగా ఆర్థికసంబంధాలు నిర్దేశింపబడాలి. ఇటీవల కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఆర్థిక పొదుపును పాటించక, జనాకర్షణను సంబంధించిన కొన్ని పథకాలు నిర్వహించి, వాడకి తగిన ఆర్థికవనరులు చేకూర్చమని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ పథకాలను అభివృద్ధికార్య క్రమాలు, దీర్ఘకాలిక ప్రయోజనాలు కోల్పోతూ దీర్ఘకాలికంగా ప్రయోజనాలు చేకూర్చగలవో ఆలోచించి, ఆ పథకాలను నిర్వహించుట మంచిది. కేంద్రప్రభుత్వ నిర్వహించే జాతీయ ప్రాధాన్యతగల పథకాలు, భారీ పరిశ్రమలు, బహుళార్థక కార్యక్రమాలకుకూడ తగిన ఆర్థికవనరులు కేంద్రం ఆదీనములోఉండాలి. కేంద్రప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు ఇతోధికంగా ప్రత్యేకసదుపాయాలు చేయుటద్వారాను, వీలైనంత వరకు రాష్ట్రప్రభుత్వాలకు నిష్పాక్షికంగా తగిన గ్రాంటులు మంజూరు చేయుటద్వారాను ఆర్థికసంబంధాలవిషయంలో సరళవిధానము అనుసరించుటద్వారా కేంద్రము, రాష్ట్రప్రభుత్వాల మధ్య ఆర్థికవిషయాలలో సత్సంబంధాలు ఏర్పడగలవు.

ఈ విధంగా కేంద్ర- రాష్ట్ర సంబంధాలు ప్రజాస్వామిక విధానము, శ్రేయోరాజ్యము, ప్రణాళికాబద్ధమైన ఆర్థికవిధానము, దేశ ఆర్థిక సమగ్రతకు వీలుగా పరస్పర ఆర్థిక స్వయంసమృద్ధికి సరళపద్ధతి ద్వారా నిర్మాణాత్మకమార్గంలో ఉండటము ఉభయశ్రేయోదాయకము. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయాలలో ప్రమేయములేకుండా సత్సంబంధాలు కొనసాగినప్పుడు దేశప్రగతి "కూడు పుష్పాలు అడుకాయలు"గా విలసిల్లుతుంది.

సమస్యలు

అయ్యా ! "మొదటిదానికి మొగుడులేకపోతే కడదానికి కళ్యాణం" అన్నారట వెనకటికి ఓ మహానుభావుడు. అలాఉంది! మన ఎన్టీఆర్ యొక్క భారతదేశంపార్టీ వ్యవహారం ! "రాష్ట్ర సమస్యలన్నింటినీ పరిష్కరించేస్తాను. ఆంధ్రను అమెరికాగా తయారుచేస్తాను ! నేను ఆంధ్రుణ్ని"అని గద్దెక్కిన ఈయనగారు రాష్ట్రసమస్యలను పరిష్కరించడం మానేసి, జాతీయసమస్యలగురించిమాట్లాడుతూ, "భారతదేశాన్ని అమెరికాగా తయారుచేస్తాను ! నేనుమొదట భారతీయుణ్ని- తర్వాతే ఆంధ్రుణ్ని"అని అంటే క్రొత్తపాట మొదలెట్టాడు ! ఇది ఎంతమాత్రమూ సమంజసం కాదు ! అదు కోట్ల ఆంధ్రులకు ఈయనపై పూర్తి విశ్వాసముందికదా అని అరవై కోట్లమంది టిప్లేస్తారనుకోవడం తెలివితక్కువతనం- అనాలిరికం. కావున మన ముఖ్యమంత్రిగారు పై విషయాలను గుర్తించి "భారతదేశం"పార్టీ యోచనను విస్మరించి, తమ ఉత్సాహాన్నంతా రాష్ట్రాభివృద్ధిపై కేంద్రీకృతం చేయమని నా విజ్ఞప్తి.

-సి. ప్రభాకర్, 47-7-32, ద్వారకా నగర్, విశాఖపట్నం 530016.

నేషనల్ హైవేతో కలపాలి

మహాశయా, నిజాంపట్నం చేపల హార్బర్ వర్షాల్యాంటు వారిచ్చిన అడుకోట్ల రూపాయలలో నిర్మాణము పూర్తయినది. విశాఖపట్నం మేజరు హార్బరు రద్దీని తగ్గించునిమిత్తం మీడియం హార్బరైన కాకినాడను మేజరు హార్బరుగా మార్చుటకు కేంద్రప్రభుత్వం వారు నిర్ణయించినటుల తెలియుచున్నది. ఒకప్పుడు ఎగుమతి, దిగుమతులకు ప్రసిద్ధిగాంచిన నిజాంపట్నం ఓడరేవు రాష్ట్రప్రభుత్వంవారు తగినవౌరవ తీసికొని కృషిచేసినయెడల భవిష్యత్తులో ఫిషింగ్ హార్బరు స్థాయినుండి మీడియం హార్బరు స్థాయికి తప్పక చేరుకోగలదు.

ప్రస్తుతం తెలంగాణాలోని ఎగుమతి, దిగుమతులన్నియు బొంబాయి హార్బరు ద్వారాను, రాయలసీమ, సెంట్రల్, సౌత్ సర్కార్ జిల్లాల ఎగుమతులు, దిగుమతులు మద్రాసునుండియే జరుగుచున్నవి. విశేషమేమనగా నిజాంపట్నం పోర్టు వున్న గుంటూరు జిల్లాలోని పొగాకు, మిర్చి, పత్తి, దనియాలు, కాటన్ సీడ్ ఆయిలు వగైరాలు మద్రాసు లేదా. బొంబాయి హార్బరుద్వారా ఎగుమతులు చేయబడుచున్నవి. ఈ దుస్థితి తొలగు నిమిత్తం నిజాంపట్నం హార్బరును అభివృద్ధి చేయుటే సరైన పని.

ఒరిస్సాలోని "పరదీప్" హార్బరు జాతీయ రహదారికి కలుపబడింది. అదే విధంగా నిజాంపట్నం ఓడరేవును జాతీయ రహదారికి కలిపిన మొదల రవాణా సౌకర్యము పెరిగి నిజాంపట్నం హార్బరు అభివృద్ధికి మార్గమేర్పడగలదు.

1980 నుండి నిజాంపట్నం హార్బరు-విజయవాడల మధ్య కొత్తబ్రాడ్‌గేజి రైలు మార్గమును నిర్మించమని పదేపదే కోరినను, మూడేండ్ల క్రితమే సర్వేపూర్తియినను నిధుల కొరత కారణాన, రాష్ట్రప్రభుత్వం దొరవ తీసికోనందువలన కార్యరూపము దరించుటలేదు.

నైజాం పాలనలో ఇంగ్లీషు ప్రభుత్వ సేనలు గుంటూరు నుండి నిజాంపట్నం హార్బరుకు రోడ్ మార్గ చేసినటుల బుడంపాడులో ఇప్పటికీ శిలాఫలకం కలదు.

నిజాంపట్నం హార్బరును నేషనల్ హైవేతో సత్వరమే కలుపు నిమిత్తం రాష్ట్రప్రభుత్వం తగిన శ్రద్ధ, చొరవ చూపవలెనని విమాందు చేయుచున్నాను.

-దోరద్ల సత్యనారాయణ. కన్వీనరు, నిజాంపట్నం పోర్టు-నిదుద్రోలు, కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వేలైను కార్యచరణసమితి, నిదుద్రోలు-522 123.

మరమ్మత్తు చెయ్యాలి

అయ్యా ! మా అదోని తాలూకాలోని గోకర్ల జంక్షనుండి అవల నటరాజ్ హోటల్ వరకూ తారురోడ్డు చాలా అధ్వాన్నంగావుంది ! ఈ తారురోడ్డు యొక్క రాళ్ళు పైకిలేచి చెల్లాచెదురుగా పడున్నాయి! వాహనాల రాకపోకలకు, ముఖ్యంగా సైకిళ్ళు నడవడం చాలాకష్టంగా ఉంది ! మా అదోని రోడ్లు ఇదుకుగా ఉన్నదృష్ట్యా ఈ రోడ్లను మరమ్మత్తుచేసే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని మున్సిపాల్టీవారిని కోర్తున్నా !

ఎస్. దేవరాజ్, 4-126, భవానిపేట, అదోని-518301.

పంతెన

అయ్యా! సంద్యాల పట్టణ నడిబొడ్డున లిక్కస్వామి దర్గావద్ద రామ కాలువపై కల వంతెన చాల ఇదుకుగా వున్నది. ఈ వంతెనకు ఇరువైపుల మలువుతిరిగి వంతెనపై ప్రవేశించాలి. వంతెనపై ఒక వాహనమొస్తే మరొక వాహనం ప్రవేశింపలేదు. సంద్యాలకు, నూనెపల్లెకు ప్రధాన రహదారిపై ఈ వంతెన వుండటం వలన రద్దీ ఎక్కువగా వుంటుంది. ఈ వంతెనపై గతంలో ఒకబస్సు మలుపు తిరుగుతూ ఒక వ్యక్తిని ఢీ కొనగా అతను మరణించాడు. తదుపరితబస్సుఒక స్త్రీని పొట్టన పెట్టుకున్నది. పదిరోజుల క్రింద్రట ఒక లారి సైకిళ్లిస్తును గుద్దిన కారణంగా అతను మరణించాడు. ప్రభుత్వం వారు దీనిని వెడల్పు చేస్తారని, చేయాలని కోరుతున్నాను.

పయ్యాడ ముస్తఫా, ఇంక్రా, సంద్యాల.

తేళ్లు

మనసున మల్లెలు

వసంతంలో విరబూసే
నవ్య ప్రసూనమా
వెన్నెలల్లే శ్వేత కాంతిని
చలవల్లగా పై వల్లరావు
ఆకుల మాటున వెండి తునకల్లె
మెల్ల మెల్లగా తపస్సుమంటావు
సాయంకాలం ఉల్లాసంగా
రేకులు విప్పి
మనుషులపై మత్తుమందల్లే
ఘుమ ఘుమలను కురిపించటమే
కాదు
వారి మనసుల్లో కలకాలం
విందుగా కొలువుండమ్మా
ఓ తెల్లని మల్లె సుమమా !

—ఇసుకపల్లి సుజాత

వేంకటేశ్వరుని సన్నిధిలో శ్రీ కోకా సుందరాకాండ

ఏలూరు, మే 13 : ఇప్పట శ్రీ వేంకటేశ్వర ఆలయ శంకుస్థాపన జరిగిన సందర్భంలో గత నెల 11 నుంచి రంగస్థల సంగీత దర్శకుడు నీసిగాయపడూ (శ్రీ కోకా రామారావు (రిటైర్డు డిప్యూటీ కలెక్టరు)చే సుందరకాండ భక్తిశ్రద్ధతో గానం చేయబడింది. వాల్మీకి రామాయణం ననుసరించి శ్రీ ఎమ్మెస్, రామారావుచే రచింపబడిన సుందరకాండను. తులసీ రామచరిత మానస్ ననుసరించి శ్రీ గుడ్ల వల్లేటి వేంకటాచలపతిరావుచే రచింపబడిన సుందరకాండను సమన్వయించి రెంటికీగల చేదలను వివరిస్తూ శ్రీ రామారావు కడు శ్రావ్యంగా గానం చేసి శ్రోతలను తరింపచేశారు. హిందూస్థానీ శాస్త్రీయ సంగీతంలో గత 40 ఏండ్లు ఆయనకు గల విశేష అనుభవం ప్రతిభా సంపత్తులతో అయా సన్నివేశాలకు సరిపడునట్లు అయా రాగాలు ఎంపికచేసి స్వంత బాణీలు కూర్చుకొని దళాగానం సాగిస్తూ అయా సన్నివేశాలు కనులకు స్పష్టంగా గోచరించినట్లుగా చేశారు.

1977లో శ్రీ ఎమ్మెస్ రామారావుగారి సుందరకాండ గానం విని ఉద్దీపితులై శ్రీ హనుమత్ స్వామియందు భక్తి ప్రపత్తులు పెంచుకొని శ్రీ రామారావు 7 సంవత్సరాలనుండి చాలా ప్రదేశాలలో సుందరకాండ పారాయణం చేశారు. వీరి భక్తి తత్పరతకు సంగీత ప్రతిభా సంపత్తులకు ముగ్ధులై భీమవరం త్యాగరాజ భక్తబృందము, రామరాజ భూషణ పరిషత్, సుహృద్ పరిషత్, అడవి బాపిరాజు కళాశాల: జానపదా సాహితీ సమితి వారు, ఏలూరు తెనుగు దర్బారు: రామకోటి విశ్వశాంతి సమాజం వారు, ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, విజయవాడ వర్తక బృందాలు, కొప్పూరు గాథేయ మండలం వారు, గుంటూరు నటరాజ ధియేటరు వారు ఘన సన్మానాలు చేశారు.

వృత్తి రీత్యా శ్రీ రామారావు డిప్యూటీ కలెక్టరు చేసి ఉద్యోగ విరమణ చేశారు. లోగడ విశ్వకవి రవీంద్రుని "రాజుగారి వాలా" నాటకానికి దేవతుల్యమైన సంగీత మందించారు. శ్రీ కంచికామాక్షి లక్ష్మీ నారాయణ వైభవం, శివకుమార సంభవం మొదలైన తెలుగు వలన చిత్రాలలోనూ, "మాతాతేరూప్ అదేక్" అనే హిందీ చలనచిత్రంలోనూ పిడు శ్లోకాలు, భక్తి గీతాలు పాడారు. (బి)

యుద్ధకాండ

యామిజాల పద్మనాభ స్వామి

108 వ సర్గ

అథాంతరిక్షే వ్యనదత్ సౌమ్య స్త్రీదళ దుందుభిః
దివ్యగంధవహస్తత్ర మారుత స్సుసుఖో వవౌ 27

రావణ వధ గ్రహించి మింట సుర దుందుభి హాయిగా మ్రోగింది. దివ్య పరిమళం వెదజల్లుతూ వాయువు చల్లగా వీచింది.

నిపేతాంతరిక్షాచ్చ పుష్ప వృష్టి స్తదా శుభా
కిరంత్ రాఘవ రథం దురావాపా మహాబలమ్ 28

ఆ వెంటనే అంతరిక్షము నుంచి రఘువీరుని రథం మీద ఒత్తుగా పూవాన కురిసింది.

రాఘవ స్తవ సంయుక్తా గగనేప్పి చ శుశ్రువే
సాధు సాధ్వితి వాగగ్ర్యా దేవతానాం మహాత్మనామ్ 29

లోక క్షేమం కోరే మహానుభావులూ, దేవతలున్నూ మేలేమేలని రాముణ్ణి ప్రశంసిస్తున్న సాధువాదం ఆకసం నుంచి అంతటా ఇంపుగా వినవస్తూంది.

అవిషేహ మహాన్ హర్షో దేవానాం చారణై స్సహ
రావణే నిహతే రౌద్రే సర్వలోక భయంకరే 30

లోకాలన్నిటిని చీకాకుపర్చి కాకుల్ని తోలినట్టు అదలించి బెదరించిన భీకరాకారుడు రావణుడు మరణించడం చారణులతోసహా దేవతలందరూ మహానందం పొందారు.

(సశేషం)

దినఫలం

14-5-1985 మంగళవారం శక॥ సం॥ 1907 - వైశాఖం - 24

* మేషం : పది విధాలా మేలు జరుగుతుంది. ఉంటే అధిక లాభదాయకమైనదినం. వ్యాపార లోపం రాదు. మీ అభీష్టం నెరవేరుతుంది.
* వృషభం : భిన్న మార్గాలలో సంపాదనకు అవకాశమున్నది. ఉద్యోగరీత్యా కూడా మేలు చేకూరగలదు. సంఘంలో కూడా పేరు ప్రతిష్ఠలు అభివృద్ధి నందగలవు.
* మిథునం : గ్రామాంతరం గాని, దూర ప్రయాణానికి గాని చాలా మంది సిద్ధపడగలరు. అన్ని విధాలా మీకు గల నైజ ప్రతిభ రాణిస్తుంది.
* కర్కాటకం : రాజకీయంగా మీ శ్రమ వృధా అయిందిగదా ! ఇంకా ఎందుకు వృధా కాలక్షేపం. చేయవలసిన పనులు చాల ఉన్నాయి. జాగ్రత్తగా చూసుకోండి.
* సింహం : స్థితి యందు మార్పురానున్నది. అందుకై రాత్రింబగళ్ళు శ్రమించవలసిన అగత్యమున్నది. ఆరోగ్యమందు అభివృద్ధి కూడ చేకూరనున్నది.
* కన్య : వృత్తి యందు మార్పు రాగల సూచన కలదు. ముఖ్యులను కలసికోగలుగుట కూడ కలదనీ, ఏదో లాభించే మార్గమున్నదని గ్రహించి, శ్రమించండి.
* తుల : బాగా దినం యోగించనున్నది. అధికారుల వలన గాని చుట్టుప్రక్కల వారి వలన గాని గొడవలు రాకుండా చూచుకోండి.
* వృశ్చికం : ముఖ్యమైన విషయాన్ని వదలి, భిన్న మార్గాలలో సంచరించటం, రాబడికై తాపత్రయ పడటం అనవసరం గదా ! ఆలోచించి అడుగు ముందుకు వేయటం మంచిది.
* ధనుస్సు : అనవసరంగా త్రిప్పట, వదులచేత చిక్కిన ధనం అందకపోవటంతో బాగా చికాకు ఎర్పడుతుంది. వైజ్ఞానిక పరంగా మీకు అభివృద్ధి సూచర దిగం.
* మకరం : ఎవరిరోనైనా షర్వణపడక తప్పదు. లావాదేవీలలో కూడా మీకు అనుకూలత, మాటకు విలువ తగ్గటం కూడ గ్రహింపగలదు.
* కుంభం : కాళ్ళతంగా లాభించగల వ్యవహారమందు శ్రద్ధ వహింప నున్నారు. తాత్కాలిక అనందానికి గురికావటం ఏమంత మంచిదికాదని గ్రహించి న్యాయంగా సంచరించండి.
* మీనం : "ఏదో అవకాశం చిక్కింది గదా !" అని ఉవలాబపడకండి. దిన మంతా ఎందమావుల వలన ప్రతిదీ మెరిసిపోతుంది, గ్రహించి మెలగండి.

-విద్వాన్ కోట సత్య రంగయ్యశాస్త్రి

కళలకు మరింత ప్రోత్సాహం

విజయనగం, మే 13 : రాష్ట్రంలో లలితకళలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం దాగాయోచిస్తున్నదని రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖమంత్రి శ్రీ పి. అశోకగజపతిరాజు ఇటీవల పేర్కొన్నారు.

ప్రముఖ బుర్రకథ కళాకారుడు శ్రీ ఎమ్. రాఘవరావుకు సత్కరించేందుకు గాను ఈనెల తొమ్మిదవ తేదీన ఇక్కడ ఏర్పాటుచేసిన ఒకసభలో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ శ్రీ గజపతిరాజు పైవిధంగా అన్నారు.

సమాజంలోని సామాన్య మానవులకు నందేశాలను అందచేయడంలోను, వారిలో అలోచనలను కలిగించడంలోను బుర్రకథ అనేది ఒకశక్తి వంతమైన, ప్రముఖమైన ప్రచార సాధనమని మంత్రి అన్నారు.

కేంద్ర ఫిలిమ్ సెన్సార్‌బోర్డు సభ్యుడు, రాష్ట్ర ఫిలిమ్ సెన్సార్‌బోర్డు అధ్యక్షుడు అయిన శ్రీ టి. సుబ్బరామిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ, కళలు, సాహిత్యం, సాంస్కృతికరంగాలలో విజయనగరం ఒక ప్రముఖస్థానాన్ని సంతరించుకొన్నదని అన్నారు. దానవంతులయినవారు తమ సంపాదనలో కనీసం 10 శాతం సొమ్మును సమాజహితానికి వినియోగించాలని, సమాజానికి తాము ఏమి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ తమని తాము ప్రశ్నించుకోవాలని, తమజీవితాలకు ఒక అర్థం పరమార్థం ఎర్పాటుచేసుకునేందుకు లోకోపకార కార్యక్రమాలలో పాలు పంచుకునేందుకు ముందుకు రావలసిందిగా ధనిక వర్గానికి చెందినవారికి అయన విజ్ఞప్తి చేశారు.

విజయనగరం పట్టణంలో కళల అభివృద్ధికిగాను శ్రీ సుబ్బరామిరెడ్డి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. బుర్రకథ కళాకారుడు శ్రీ రాఘవరావుకు 10 వేల రూపాయల చెక్కును శ్రీ రెడ్డి అందచేశారు.

శ్రీ రాఘవరావుకు నటభరత శ్రీరావు గోపాలరావు సత్కరించారు.

ఆ సందర్భంలో శ్రీ రావుగోపాలరావు ప్రసంగిస్తూ ఒక కళాకారుడికి సత్కారం జరగడం అంటే అది కళకు సత్కారం జరగడమే అవుతుందని అన్నారు. కళ, సాంస్కృతిక

గ్రంథసమీక్ష

రామకథామృతము

గ్రంథకర్త : శ్రీ వెంపరాల వెంకట సూర్యారావు 13_1_61. సూర్యారావుపేట, కాకినాడ_1 ప్రతులకు గ్రంథకర్త చిరునామా. వెలలేదు.

"వేదవేద్యే పరేపుంసి
జాతేదశరథాత్మజే
వేద : ప్రాచేతసాదాసీత్
సాక్షా ద్రామాయణాత్మనా"-

వేద వేద్యుడైన పరమపురుషుడు (శ్రీరామునంతుడు) దశరథనందనుడై (రాముడై) పుట్టగా వాల్మీకి ముఖత : నీదం రామాయణ రూపములో రూపొందింది.

దీనివల్ల రామాయణం వేదసమ్మితమనీ రాముడు వేదపురుషుడనీ అంటే వేద అనీ అంటూగా చెప్పవచ్చు. విశ్వామిత్రుడు రాముణ్ణి వేదగానే గుర్తించాడు,అగస్త్యుడు అధ్యాత్మ రామాయణం.

మానవుడై అవతరించిన పరమ పురుషుడు వైదికధర్మాన్ని లోకములో ఆదరణరూపంగా ప్రతిష్ఠించాలని అనుకుని ఆచరించి ఆదర్శపురుషుడై పురుషోత్తముడైనాడని రామాయణం సామాన్య దృష్టిలో చదివినా తెలుస్తుంది. ఏ ఒకటి రెండు సంఘటనలో విడిచిపెట్టితే రాముడు సామాన్య మానవుడుగానే కనిపిస్తాడు.

రాముని అవతారతత్వం విశ్వవిఖ్యాతం అవడానికి కైకేయి సూత్రధారిణి. ఆమెను కేవలంగా చూసి "దుష్టురాలు" అని అనరాదని నా అభిప్రాయం. వెనుకనున్న రహస్యాలేవో.

దశరథుని భార్యలు ముగ్గురూ కౌసల్యా సుమిత్రా, కైకేయి ఇచ్ఛాజ్ఞాన క్రియా శక్తులు, సీతారాములు ప్రకృతి పురుషులు. తిరుపతిశ్రీవేంకటేశ్వరస్వామి వారి పక్కన శ్రీదేవి భూదేవి మహనవరూపిణి సీత. కనుక శ్రీమాతృత్వం అమె యందుకలిగి తరించడమే లక్ష్యముగా రావణుడు ప్రయత్నించాడు. అతని ప్రయత్నం వామాచారానికి దీప్రపక్షల్పం.

రామాయణం గాయత్రీమంత్రాక్షర సహితమై పరమ పావనమై భవతారక మౌతుంది. ఇరవైనాలుగువేల శ్లోకాల సంఖ్యా ప్రమాణమైతే ఉత్తరకాండ కలిపితేనే బాగుంది.

ప్రస్తుత విషయం వెంపరాలవారి గ్రంథం గురించి :- రామాయణానికి సంబంధించి లభించినంతవరకు సంస్కృత ఆంధ్రాలూ తమిళ, హిందీ పాశ్చాత్య భాషలూ సంతరించుకున్న విషయం, సిద్ధాంతాల్లో విన్నదీ స్వబుద్ధికి తోచినది సమన్వయిస్తూ యీ గ్రంథం వచనం రాశారు.

రామాయణమందలి ముఖ్య పాత్రలనూ వారికి కథకో గల సంబంధం. ఆ పాత్రలకు స్వభావాలూ చిన్న చిన్న మాటలతో తేట తెలుగున తెలిపి సామాన్య పాఠకులకు కూడా సులభగ్రాహ్యమైనట్టు చేశారు.

రామాయణమందలి ఆయాసర్గలు ఆయా కోరికలను తీరుస్తాయని లిస్ట్_కో_వాడు చెప్పిన సర్గ సంఖ్యలనిచ్చాడు. రెండవ భాగములో ఆదిత్య హృదయం, శ్రీరామ సీతాహనుమదష్టోత్తరనామావళి, అంజనేయ దండకం, హనుమాన్ చాలీసా, చెంచు రామ కవి రచించిన శ్రీరామనామ మాహాత్మ్యము అనే గేయమూ ఉన్నాయి.

ఆస్తికతకు అంజనిఘటించే వారందరూ ఆదరించదగిన గ్రంథం. కావలసిన వారికి ఇది అమూల్యం. అదీ విశేషం.

_యామిజాల పద్మనాభస్వామి

మధు హృదయం

అరాల వెల .రూ. 3_00లు.

ప్రతులకు:_ విపంచిబుక్స్: 47_3_28 5వ క్రాస్ స్ట్రీట్: ద్వారకానగర్: విశాఖపట్నం_16.

ఉమర్‌ఖయ్యాం తత్త్వం ఒకరెండు కవిత్వంలో ఒక భాగంగా పరిణమించటం కొత్త విషయం కాదు. ఐతే ఉమర్ ఖయ్యాం, చెప్పిన ప్రేయసి, మధువు శేషలం వాటికే ప్రతీకలా తేర అంతకు మించిన పరమ రహస్యం ఏమైనా ఉన్నదా ? అని ఆలోచనాపరులు అన్వేషించటం జరిగింది. కవిత్వంలో ఒక కొత్త మార్గం ఒక కవి ప్రవేశపెట్టినప్పుడు దానికి అనుయాయులు తయారవటం సహజమే. జీవితానికి మధువు, మానిని మాత్రమే ప్రధానమనుకుంటే విచ్చాసుపత్రికి దగ్గరగా ప్రయాణిస్తున్నట్టే ఉమర్‌ఖయ్యాంలో జాత్యాత్మకతను విలిన్న దృక్పథాల్లోంచి చాలమంది చెప్పారు. పులిని చూసి తక్కినవి వాతలు పెట్టుకోవడం అనారోగ్య లక్షణం కదా! ఈ కవి కావ్యారంభంలో ఇట్లా చెప్పుకొన్నాడు.

"ఇది మాధుర్య మధూ ప్రకంపనల
హాయిన్ ఓందిచిందించుటలో
మదిలో రేగిన రాగ భావముల
ధామన్ జూచి పలుకాడుటో
పదలాలి త్వమువై గుర్తి మధుపా
దావంపు టుత్సాహమో
అది యేమైన మనోహరమ్ములివి
ఊహల్ నిత్యమో నవ్యముల్.

మదిర, మానిని, కాలపు, జీవితపు కాత్కాలికత ఇత్యాదులైన విషయాలు కవిలా వస్తువులు ఈ సంకలనంలో చాలా పాదాలు ఉమర్ ఖయ్యాంకు అనువాదం అనిపిస్తాయి. కాని రచయిత ఎక్కడా ఇది అనువాదమని చెప్పలేదు. అంకితం మాత్రం ఉమర్‌ఖయ్యాంకు ఇచ్చినట్లుగా చివర

"నీ "దుఃఖాయతు" లందు వర్ణింపబడిన విధముగనె నీదు జీవితపథముగూడ గరళచియుండిన భువిని ధన్యుడవు నీవు అందుకొనుమోయి ఉద్రుఖయాము నాదు రక్తి మయమైన భావ సౌరభము గల్గు "మధుహృదయ"మిచ్చు గీతసుమాలమాల"

ఈ పాదాల్లో అర్థం అవుతోంది. రక్తి అయినా భక్తి అయినా హద్దులు దాటితే అపహాస్యంపాలు కాక తప్పదు.

"ఇచ్చు జనింపదాయె పుది
కింకొక కార్యమునంద దేమొనే
మెచ్చి తపించు నీదయిన
మేని మెఱుంగు తెరంగునొంపుకే
మచ్చికతోడ వచ్చినను
మన్నన సేయుము యవ్వనంబు నీ
వెచ్చని స్పర్శగోరి కడు
వేదన పొందుచునుండె రమ్మికన్"

ఇది వీరి కవిత్వ ఫిలాసఫీ.

—రాత్రిక

గీత: ఎ రెలిజియస్ కమ్యూనిస్ట్ బ్రీటిస్ (ఇంగ్లీషు)

రచన: మహర్షి అవదేశ్, వెల_లేదు: ప్రచురణ : విష్ణు ఎన్‌లైటెన్‌మెంట్ మూవ్‌మెంట్, కోర్ట్ రోర్‌వాల,కాట్రిడేక్ లండ్, ఓర్డ్‌సిటీ, ఎటావా (ఉ.ప్ర).

భగవద్గీతను గురించి ఆంగ్లంలోను ఇతర భాషలలోను కూడా ఇటీవలి కాలంలో పెక్కు వ్యాఖ్యానాలు వెలువడడం సుదాదరహం. కాని ఈఆంగ్ల గ్రంథంలో పెక్కు నూత్నాంశాలున్నాయి. నాలుగు అధ్యాయాలున్న యీ 46 పుటల పుస్తకంలో యీ రచయిత ప్రజలకోసం యుద్ధం చేయడం పుణ్యం. పెట్టుబడిదారీ విధానం రక్షణకు యుద్ధం చేయడం పాపం అంటాడు. భగవద్గీత నుంచి అందుకు ప్రమాణాలనుదహరించాడు. ఈనాడు ప్రపంచంలో వున్న కమ్యూనిజంలో ఆత్మకు స్థానం లేదు కాబట్టి అది విఫలమవుతున్నదని ఈ రచయిత. ఆత్మ కేంద్రంగా మానవతకు కర్తవ్యాన్ని దగవద్గీత ప్రబోధించుతున్నదంటూ అందులో భగవద్గీత శ్లోకాలను ఈ రచయిత ఉదహరించుచున్నాడు. ప్రాకృపట్టిమాలకూ ఆత్మవారం. పదార్థ వాదాలకూ సంబంధించిన సమస్య ఇది. ఈ రచయిత వాదనలో పెట్టుబడిదారులూ లేరు. కార్మికులూలేరు. ధర్మంకోసం. సత్యంకోసం. న్యాయం కోసం, ప్రజల భద్రత కోసం, యుద్ధం చేయడం కృషిచేయడం పవిత్రం, మన కృషి తొలుతసంఘంకోసం ప్రజాసంక్షేమం కోసం యుద్ధం చేయవలసి వస్తే_అన్న, తమ్ముడుపంటి సంబంధాలను లెక్కించరాదు. అద్వైతం కూడా ఇదే ప్రబోధించుతుందిగదా!

దేవీ దీక్షా విధానం

(శ్రీ కనక దుర్గ దీక్షపుహిమ)

గ్రంథకర్త _ బ్రహ్మశ్రీ రాచకొండ కామేశ్వరశర్మ, వెల లెలియదు. ప్రతులకు రాచకొండ కామేశ్వరశర్మ, కనకదుర్గగుడి మెట్లవద్ద, మల్లికార్జునపేట, విజయవాడ_1

క్షేత్రమహిమ, ఇంద్రకీలుని తపస్సు, కిరాతార్జునీయం, కృష్ణవేణినది పుట్టుక, కృష్ణవేణీనదీ స్నాన విశేషము వంటి 26 అధ్యాయాలున్నాయి ఈ 113 పుటల పుస్తకంలో. ఆస్తికులు, భక్తులు తెలుసుకోవలసిన అంశాలు పెక్కుపున్నాయి ఈ చిన్న పుస్తకంలో. మహాభారతంలో దుర్గాస్తుతి కలదని ఎంతమందికి తెలుసు? కిరాతార్జునీయం కథ బాగా సందికి తెలిసి వుండొచ్చు. విశేషించి "కృష్ణవేణీ నది పుట్టుక" అనే అధ్యాయం చాలా ఆసక్తి దాయకంగా ఉంటుంది. సమ్మకం కల భక్తులకు "అమ్మ" అనే అధ్యాయం అందరూ చదువ తగినది. "దేవీ భాగవతావతరణము" మనందరం చదవడం కాదు నిత్యా పారాయణ చేయ తగినది. అసలు ఇదంతా ఒక చారిత్రం అని కొట్టేసే వారి కొక సమస్కారము.

_ వి. ఎస్. అవధాని

శ్రీ క్రీస్తుయేసు హిందూ దేవుడా ఆలోచించండి !

రచయిత : యం. సుబ్రహ్మణ్యం క్రవుసుసైజు 68 పుటలు వెల. రు. 8-00

ప్రతులకు : యలమంచిలి వెంకటప్పయ్య మధుగార్డెన్స్, విజయవాడ_10,

ఏసుక్రీస్తు బోధనలు మంచివే ! అయితే మన క్రయిస్తవ మత ప్రచారకులు క్రీస్తు బోధనలను సరిగా అర్థం చేసుకోలేక, విత్తం వచ్చిన రీతిన మూఢ మార్గంలో ప్రచార ఉపన్యాసాలను సాగిస్తుంటారు. వారిమాటలు విజ్ఞులకు తెలివితక్కువగా, హాస్యాస్పదంగా కనిపించడం సహజం.

నేటి క్రయిస్తవ ప్రచారకుల వాక్యాలు కొన్ని క్రయిస్తవ మత సిద్ధాంతాలకు ఎంత విరుద్ధంగా ఉండేవీ. ఎంత విడ్డూరంగా ఉండేవి ఈ రచయిత సోదాహరణంగా విరూపించాడు. రచనలో ఎక్కడా క్రయిస్తవ మతంమీదగానీ, క్రీస్తుమీద గానీ అగౌరవం రసబడదు, అందువలన నిజమైన క్రయిస్తవులెవరికీ ఈ గ్రంథం ఏ మాత్రం దాడి కలిగిందదు.

అయితే ఈ పుస్తకం కీర్తికనుగుర్చిన విషయం ఏమిటో రచయిత ఎక్కడా సరి చర్చించబడు.అసలు పుస్తకం పేరుకూ లోపల ఉన్న విషయానికీ సంబంధమే లేనట్లనిపిస్తుంది. అందుకే కాబోలు రచయిత "...ఆలోచించండి !" అనిగూడా అన్నాడు. ఆలోచింపగా, పుస్తకంలో రచయిత బైబిలునుండి పేర్కొన్న విషయాలూ. సనాతన హిందూ ధర్మశాస్త్ర పురాణాలనుండి పేర్కొన్న విషయాలూ పోల్చి చూచుతుంటే క్రీస్తు బోధనలకూ, హిందూమత విశ్వాసాలకూ నేడా లేదని తెలుస్తుంది. ఈ రచయిత సైలికి మచ్చుగా కొన్ని వాక్యాలు _ (67వ పుటనుండి)

"యేసుప్రభువు ప్రచారము చేయునప్పుడు తన్ను పెండ్లికుమారుడుగా పోల్చుకున్నాడు. దీనిస్థితి యేమనగా శైవ మతములో శాంభవీ దీక్ష నిచ్చు ఆచారము వంటిది. శాంభవీదీక్ష నివ్వబడిన తర్వాత ఆ వ్యక్తి పుడుపుడబడినా. శ్రీ అయినా పరమశివుణ్ణి తన భర్తగా స్వీకరించినట్లవుతుంది నిజంగా శివుని భార్య అయిన వ్యక్తికి లేక ప్రభువును పెండ్లి కుమారుడుగా తలచి తాను పెండ్లి కుమార్తెగా చూచిన వ్యక్తికి కులాలు, మతాలు, గోత్రాలు, నీ దేవుడు, నా దేవుడు, హెచ్చుతగ్గులు, దౌర్జన్యాలు ఉండవు"

— పులిచెర్ల సాంబశివరావు

కరువు, కాటకాలకు నిలయం కదిరి తాలూకా

అనావృష్టికి నిలయం అనంతపురం జిల్లా.

ప్రతియేడు వర్షాలు తక్కువతాతములోనే పడుచున్నవి. కదిరి తాలూకాలో మరీ తక్కువ వర్షపాతము పడినట్లు లెక్కలు చెప్పుచున్నవి. కదిరి తాలూకాలో గత ఐదు సంవత్సరముల నుండి వర్షాలు సరిగా పడక తీవ్రకరువు ప్రతి ఏడాది ఏర్పడుచున్నది. కదిరి తాలూకాకు కాలువల నీటి వసతి పొత్తిగాలేదు. ప్రాజెక్టులు అసలే లేవు. ఉన్న ఒక్క చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు వలన పెద్ద ప్రయోజనము లేదు.

కదిరి తాలూకాలో 1983_84: 84_85 సంవత్సరములలో పండిన పంటలవివరాలు:

1983_84	ఎకరాలు	1984_85 ఎకరాలు
వరి	5881	2500
జొన్న	678	452
రాగి	6140	5800
వేరుశెనగ	291	120
పచ్చిమిరప	680	640
చెరుకు	328	435
పలములు, కూరగాయలు	437	970
ఆహార_ఆహారేతరపంటలు	6614	5824

84_85లో పెట్టిన పంటలు తక్కువ వర్షాలుకురియడములో అర్థవంతేపండినది. 85 86 సం.లో ఇంతవరకు వర్షాలు పడనందువల్ల రైతులు దీనముగా ఆకాశము వంక చూస్తూ చేతులు ముడుచుకొని కూర్చున్నారు. బావులలో నీటిమట్టం ఏనాడో తగ్గిపోయినది. తాలూకాలోని విడవరాముని చెర్వు, పొంతల చెర్వు, ముత్యాల చెర్వులో నీళ్లు పూర్తిగా ఎండిపోయాయి. కొద్దిపాటి బావులలో నీళ్లుఉన్న కారణముగా రైతులు పట్టుపంటను పెట్టారు. నీళ్లు సరిగా లేనందున పట్టుపంట పూర్తిగా దెబ్బ తిన్నది. కదిరి తాలూకాలో గత 6సంవత్సరముల నుండి రైతులు,కూలీలు పట్టుపంటలపై ఆధారపడి జీవిస్తున్నారు, ఇపుడు అదికూడ లేకుండా పోయినది.

కదిరి తాలూకాలో వ్యవసాయదారులు 72.301 మంది. వ్యవసాయ కూలీలు 60.912 మంది ఉన్నారు. వ్యవసాయ కూలీలకు ఎనలులేక ఇతర ప్రాంతాలకు వలసవెళ్లుచున్నారు. ఈ తాలూకాలో వర్షాలు వస్తేనే పంటలు వేస్తారు.లేకుంటే బీడుభూములే.

వర్షములు తక్కువైనందువల్ల ఎక్కడ పచ్చిక లేనందువలన పశువులు గడ్డికి అవస్థపడుతున్నాయి. పశువులకు మేతపెట్టలేని రైతన్నలు పశువులను కసాయిబరతాలకు తరలించుచున్నారు.

కదిరి తాలూకాలోని పెదబల్లి వద్ద గల పాపాఘ్ని ప్రాజెక్టును వెంటనే నిర్మించితే కొన్నివేల ఎకరాలు సాగులోనికి వస్తాయి. బావుల్లో నీటిమట్టము పెరిగి తాలూకాలో నీటి సమస్య తగ్గుతుంది. తాలూకాలోని చెరువులను మరమత్తు చేయించవలసివుంది. పెద్ద్యాలేషన్ చెరువులను గొట్టపు బావులను తాలూకాలో విరివిగా నిర్మించవలసి వుంది. చెన్నరాయస్వామిగుడి ప్రాజెక్టును ఆనకట్టను ఎత్తుచేయవలసి వుంది. రైతులకు విరివిగా సబ్సిడీ పథకము మీద బూరాలు ఇచ్చి బావులలోని పూడికతీయించాలి. భూగర్భ జలాలను వెలికితీసి కాలువల ద్వారా నీళ్లను రైతులకు అందచేయవలసిన అవసరము ఎంతైనా వున్నది.

— డాక్టర్ ఏ. జయచంద్ర

మిత్రపక్షాలు: వాటి పాత్ర

"ప్రభుత్వాన్ని విమర్శించలేనప్పుడు ప్రతిపక్షానికి అర్థం లేదు"

మన రాష్ట్రంలో తెలుగుదేశంతో ప్రతిపక్షాలు పొత్తు పెట్టుకున్న దగ్గర నుండి ఇరుపక్షాలు అవలంబిస్తున్న ధోరణి తెలియజెయ్యాలంటే అదో వివాదాస్పదమయిన అంశమే అవుతుంది. దానికాకారణం రాష్ట్రంలో ప్రతిపక్షాల పొత్తు ఒక వివాదాంశం కావటమే.

అసలు రాష్ట్రంలో తెలుగుదేశం కాంగ్రెసేతర ప్రతిపక్షాలు పొత్తు పెట్టుకోవడంలో ప్రధానాశయం ఒకటే- అదేమిటంటే కాంగ్రెస్ [ఐ] తమందిరి ఉమ్మడి శత్రువు కాబట్టి దాన్ని ఎదుర్కోవడం కోసమే వారు కలియటం జరిగింది. అంతేకాని వారి మధ్య ఎటువంటి సిద్ధాంతాల కలయిక జరుగలేదు. ఎవరి సిద్ధాంతాలు వారివి. ఎవరి పద్ధతులు వారివి. ఎవరి నడవడిక వారిది. ఒక పార్టీ సిద్ధాంతాలు, పద్ధతులు నడవడిక రెండో పార్టీలో కలియవు. అలాంటిదివారు పొత్తు పెట్టుకోవడానికి కారణం కేవలం ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ)ని ఓడించి సీట్లు సంపాదించుకోవడం, కోసమేనన్నది మనం గ్రహించాలి. దీనివలన ప్రతిపక్షాలు మాత్రమే లాభం పొందలేదు. తెలుగుదేశం కూడా లాభం పొందింది. అయితే కాంగ్రెస్ (ఐ)ని ఎదుర్కోవాలన్నవారి ఉద్దేశ్యం సఫలీకృతం కావాలంటే ఎవరివలన ఎవరు ఎక్కువ ప్రయోజనం పొందారన్న విషయాన్ని కూలిలిపెట్టారి. ఇటీవల కొందరు ప్రతిపక్షనాయకులు. తెలుగుదేశం నాయకులూ కూడా ఈ విషయాన్నే పట్టుకు వ్రేలాడుతున్నారు తెలుగుదేశం తమవలనే బాగుపడిందని ప్రతిపక్షాలు, అంటుంటే, ప్రతిపక్షాలు తమవలనే వాటి ఉనికిని నిలుపుకోగలిగాయని తెలుగుదేశం వారు అంటున్నారు.

ఏది ఏమయినా కాంగ్రెసేతర ప్రతిపక్షాలు తెలుగుదేశం పొత్తు ఎన్నికల వరకే. ఆ తర్వాత ఎవరి నడవడికవారిది, ఎవరి ఉద్దేశ్యాలు వారివి. ప్రతిపక్షాలు ఎప్పటిలాగానే తమ విమర్శనాస్త్రాన్ని కొనసాగించాలి. అలాగే తెలుగుదేశం కూడా ప్రతిపక్షాల విమర్శలను ఎరిగినవరకూ తీసుకుని తమ పాలనను కొనసాగించాలి. లోక్‌సభ ఎన్నికల్లోనూ. శాసనసభ ఎన్నికలలోనూ. తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్న కొన్ని జాతీయ స్థాయి ప్రతిపక్షాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని మనుపటిలా గట్టిగా విమర్శించలేకపోతున్నాయనిపిస్తుంది. వారు ఈ పంథాను మార్చుకోవాలి. ప్రభుత్వం కొనసాగిస్తున్న అస్తవ్యస్త ధోరణిని విమర్శించడంలో ప్రతిపక్షాలు ఏ మాత్రం వెనుకాడరాదు. అలా వెనుకాడినప్పుడు ప్రతిపక్షానికి అర్థంలేదు.

వేగిరెడ్డి హరిచక్రవర్తి,
హనుమాన్‌జంక్షన్.

నూజివీడులో స్వర్ణ కచేరి

నూజివీడు, మే 13 : స్థానిక అడవి ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలోని సద్గురు త్యాగరాజ సన్నిధిని బుద్ధపూర్ణిమ పర్వదినాన (మే 4న) యెనిమిదేండ్ల ప్రాయమున్న బాలిక "స్వర్ణ" తన వయసుకు తగినట్లు శాస్త్రీయ సంగీత పాటకచేరి జరిగింది. ఈమె హైద్రాబాదు వాస్తవ్యులు శ్రీ రాయప్రోలు బ్రహ్మానంద శాస్త్రి శ్రీమతి లలిత దంపతుల ముద్దుబిడ్డ. 2వ తరగతిలోనికి వచ్చినా పుస్తకాలు చూసి చదువుకునేటంత అక్షరజ్ఞానమైనా లేకుండానే దాదాపు యాభై కీర్తనలు నేర్చుకోవడం విశేష విషయంగా వుంది. ఈమెలో యీ ప్రతిభా పాటవాన్ని యెట్లా కనిపెట్ట గలిగారో తిరువయ్యూరు లోని త్యాగ బ్రహ్మ ఆరాధనోత్సవ సభవారు యీమె అక్కడ గానంచేసే అవకాశం యీమెకు బహుమతి ప్రదానోత్సవాలు జరిగాయి.

ఈ బాలిక యిక్కడ చేసిన కచ్చేరిని "వాతిని గణపతిం" తో ప్రారంభించి ఆయా స్వరస్థానాలను చక్కగా అందుపరుంటూ త్యాగరాజ కీర్తనలతోపాటు మంచి వైవిధ్యంగల కీర్తనలు _ స్మర వారం వారం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, తిల్లానా మొదలైన వాటిని మొత్తం 16 పాడటమేగాక హిందీలో "సామజ వర గమన" కీర్తనను, ఒకటి రెండు నిమిషాలు రాగాలాపనను చేయడం దాంతో ముద్దుగా ఉంది.

ఈ కచేరీలో వాయులీన సహకారాన్ని యీ, పళిగాయిని విత్యపాదులైన శ్రీ రాయప్రోలు బ్రహ్మానంద శాస్త్రి అందివ్వగా మృదంగ సహకారాన్ని శ్రీ మారంపూడి కూడా యిచ్చారు. అనేక ప్రదేశాలలో రామస్వామి అందించాడు. (క)

సినిమా వార్తలు

"ఇల్లాలికో పరీక్ష" పూర్తి

గత సంవత్సరం "ఈ రీత్సు ఇల్లాలిది" వంటి చక్కని చిత్రాన్ని నిర్మించిన ఎ. ఆర్.ఆర్. పిక్చర్స్ సంస్థ మరొకటి నిర్మిస్తున్న "ఇల్లాలికో పరీక్ష" చిత్ర నిర్మాణ కార్యక్రమాల్ని పూర్తి కావించుచుంది.

మా పాత చిత్రం "ఈ రీత్సు ఇల్లాలిది" కన్నా యీ చిత్ర కథ యింకా బాగా వచ్చింది. మేము అనుకున్నప్రైమ్‌లో చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేయడానికి మోహన్‌బాబు, సర్వదమన్ బాలినేని ప్రసాద్ ఎంతగానో సహకరించారు. వారి పూర్తి సహకారం వల్లనే యీ చిత్రాన్ని యింత తొందరగా ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేసాము. భర్తను ఏమీ అనలేక కొడుకును తిట్టలేక సతమతమయ్యే పాత్రలో శారదగారి నటన అపూర్వం. తండ్రి కొడుకులుగా రెండు విభిన్నమైనపాత్రలను మోహన్‌బాబు చక్కగా చేసారు. ఎలాకి... గడుసుదనయిన ధనుప్రియ పాత్ర ఓ తమాషాగా సాగుతుంది. చిత్రంలోని 6 పాటల్లో 4 పాటలను చిత్రీకరించాము. స్మిత పై ఓ పాటను చిత్రీకరించాల్సి వుంది. మే నెలలో డబ్బింగ్ తదితర కార్యక్రమాల్ని జరిపి పూర్తి చేస్తాము. అన్నాడు చిత్ర సమర్పకులు కె. వెంకట్రామరాజు.

మోహన్‌బాబు ద్విపాత్రాభినయం పోషిస్తున్న యీ చిత్రంలో శారద, ధనుప్రియ సత్యనారాయణ, సారధి, సుబ్బరాయ శర్మ సత్యనారాయణ, త్యాగరాజు, వి.కొటా. కృష్ణమూర్తి, ఆర్. పద్మరాజు, అనూరాధ, స్మిత ముఖ్య తారాగణం.

మోదుకూరి జాన్సన్ కథకు గణేష్ పాత్రోసంభాషణలు సమకూర్చగా సంగీతం రాజ్.. కోటి: కెమెరా_ విపిన్‌దాస్: కళ_ కె. రామలింగేశ్వరరావు: ఎడిటింగ్_నాయని మహేశ్వరరావు: ప్రొడక్షన్_సూరి: ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్_ కె. దృవకుమార్: కో డైరెక్టర్_గూనా: సహకార దర్శకత్వం_ వి. నాగేశ్వరరావు ముఖ్య సాంకేతిక నిపుణులు: నిర్మాత_ కె.యల్.యన్. ఎస్. రామచంద్రరాజు: సమర్పణ_ కె. వెంకట్రామరాజు: దర్శకత్వం _ తాతినేని ప్రసాద్.

—జగన్

మాజీసైనికోద్యోగిఆత్మహత్య?

కందుకూరు, మే 13 : తనకివచ్చే పింఛను రు. 180లో తన రెండు కుటుంబాలని పోషించలేక ఒక మాజీ సైనికుడు ఆత్మహత్య చేసుకున్న ఉదంతాన్ని ఎస్. ఐ. శ్రీ కె. కొండయ్య చెప్పాడు.

టి. శ్రీరామచంద్రమూర్తి (35) అను ఒక మాజీ సైనికుడికి భార్యా పిల్లలు ఉన్నారు. అతను ఐదేవారిపాలెంకుచెందిన రత్నమ్మతో సంబంధం కలిగి ఉన్నారని. అతనికి వచ్చే పింఛను రు. 180 ఈ రెండు కుటుంబాలను పోషించుటకు సరిపడనందున ఐదేవారిపాలెంలో ఉరివేసుకున్నాడని శ్రీ కొండయ్య తెల్పాడు.

వేకువఝామున చూచేసరికి ఉరితో ఉన్నాడని రత్నమ్మ తెలుసుకుని, ప్రతుకు బాదేమోనని ఉరికోసి క్రిందకి దించినట్లు చెప్పిందని ఎస్. ఐ. చెప్పాడు.

పోస్టుమార్టం రిపోర్టు ఇంకా అందలేదని. అది అందేవరకు దీనిపై నిర్ణయం తీసుకోవడం కష్టమని ఎస్.ఐ. తెల్పాడు.

శ్రీరామమూర్తి స్థానిక స్టేట్‌బ్యాంక్‌లో నైట్ వాచమన్ చేస్తున్నాడు. ఇతను కొద్దిరోజులలో పర్మినెంటు ఉద్యోగిగా కాబోతున్నాడని తెలుస్తోంది. (క)

మేదరమెట్లలో పాఠశాల భవనం

ఒంగోలు, మే 13 : ప్రకాశంజిల్లా మేదరమెట్ల గ్రామంలో రు. 2.50 లక్షల వ్యయంలో నిర్మించనున్న జిలాపరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి రాష్ట్ర కార్మిక శాఖామంత్రి శ్రీ ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన తదుపరి ఒక లక్ష ముప్పదివేల మంది కార్మికులను కనీస వేతనచట్టం పరిధిలోనికి తెచ్చామని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ దప్పిడి వెంగయ్య మాట్లాడుతూ, యీ భవన నిర్మాణానికి యస్. ఆర్.యి.పి.నిధులనుండి రు. 2.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అద్దంకి శాసన సభ్యులు డాక్టరు చెంచు గరటయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ హైస్కూలు నిధులు కేటాయించి ప్రస్తుతమున్న ఉన్నత పాఠశాలను జూనియర్ కాలేజీగా మార్చాలన్నారు.

పరుచూడు శాసన సభ్యులు డాక్టరు దగ్గుబాటి వేంకటేశ్వరరావు మాట్లాడుతూ, అమ్మకం కాకుండా నిల్వవున్న ప్రస్తుతి పంటను రైతులు నిరుత్సాహ పడకుండా మార్కు_ఫెడ్ ద్వారా అమ్ముకొనవచ్చునని అన్నాడు. (క)

"ఇల్లాలికో పరీక్ష" పూర్తి

గత సంవత్సరం "ఈ రీత్సు ఇల్లాలిది" వంటి చక్కని చిత్రాన్ని నిర్మించిన ఎ. ఆర్.ఆర్. పిక్చర్స్ సంస్థ మరొకటి నిర్మిస్తున్న "ఇల్లాలికో పరీక్ష" చిత్ర నిర్మాణ కార్యక్రమాల్ని పూర్తి కావించుచుంది.

మా పాత చిత్రం "ఈ రీత్సు ఇల్లాలిది" కన్నా యీ చిత్ర కథ యింకా బాగా వచ్చింది. మేము అనుకున్నప్రైమ్‌లో చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేయడానికి మోహన్‌బాబు, సర్వదమన్ బాలినేని ప్రసాద్ ఎంతగానో సహకరించారు. వారి పూర్తి సహకారం వల్లనే యీ చిత్రాన్ని యింత తొందరగా ఒకే షెడ్యూల్‌లో పూర్తి చేసాము. భర్తను ఏమీ అనలేక కొడుకును తిట్టలేక సతమతమయ్యే పాత్రలో శారదగారి నటన అపూర్వం. తండ్రి కొడుకులుగా రెండు విభిన్నమైనపాత్రలను మోహన్‌బాబు చక్కగా చేసారు. ఎలాకి... గడుసుదనయిన ధనుప్రియ పాత్ర ఓ తమాషాగా సాగుతుంది. చిత్రంలోని 6 పాటల్లో 4 పాటలను చిత్రీకరించాము. స్మిత పై ఓ పాటను చిత్రీకరించాల్సి వుంది. మే నెలలో డబ్బింగ్ తదితర కార్యక్రమాల్ని జరిపి పూర్తి చేస్తాము. అన్నాడు చిత్ర సమర్పకులు కె. వెంకట్రామరాజు.

మోహన్‌బాబు ద్విపాత్రాభినయం పోషిస్తున్న యీ చిత్రంలో శారద, ధనుప్రియ సత్యనారాయణ, సారధి, సుబ్బరాయ సత్యనారాయణ, త్యాగరాజు, వి.కొటా. కృష్ణమూర్తి, ఆర్. పద్మరాజు, అనూరాధ, స్మిత ముఖ్య తారాగణం.

మోదుకూరి జాన్సన్ కథకు గణేష్ పాత్రోసంభాషణలు సమకూర్చగా సంగీతం రాజ్.. కోటి: కెమెరా_ విపిన్‌దాస్: కళ_ కె. రామలింగేశ్వరరావు: ఎడిటింగ్_నాయని మహేశ్వరరావు: ప్రొడక్షన్_సూరి: ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్_ కె. దృవకుమార్: కో డైరెక్టర్_గూనా: సహకార దర్శకత్వం_ వి. నాగేశ్వరరావు ముఖ్య సాంకేతిక నిపుణులు: నిర్మాత_ కె.యల్.యన్. ఎస్. రామచంద్రరాజు: సమర్పణ_ కె. వెంకట్రామరాజు: దర్శకత్వం _ తాతినేని ప్రసాద్.

—జగన్

(గతసంచికతరువాయి)

62 సరేలే. మిగతాది రేపు మాట్లాడుకుందాం. నే వెళ్ళొస్తా. బాలా పొద్దు పోయింది." అంటూ యింటికి వెళ్ళిపోయాడు సుబుద్ధి.

యథాప్రకారం, ఇంట్లో మంచంమీద పడుకొని, నిద్రపోవడానికి ప్రయత్నించాడు సుబుద్ధి. ఎంత ప్రయత్నించినా నిద్రపట్టలేదు. బుర్రలో ఏవేవో ఏచ్చి ఆలోచనలు పరుగెడుతున్నాయి.

ఒక రాత్రి సమయంలో సుబుద్ధి తల్లికి దాహంవేసి. నీళ్లు తాగడానికి లేచింది. అపుడు సుబుద్ధి గదిలోంచి యిలా వినబడ్డాయి మాటలు :

"నేను చాదుమతితో సంబంధం మానడానికి వెళ్తున్నానని చెప్పడానికి సమయం కలిసిరాలేదు. ఆ కోమల హృదయానికి యెంత బాధ కలిగిందో. లేకపోతే మీ నోటి ద్వారా విషయం వింటామనుకున్నా మీరు చెప్పలేదని అనటంలో కొంత బాధ యిమిడి నట్టే కన్పిస్తోంది."

అం అటు, ఇటు దొర్లుతున్నాడు. తల్లి మంచినీళ్ళుత్రాగుతూ, కొడుకు రొదంతా విని, తనయుడికి నిద్రపట్టక, బాధపడ్తున్నాడని గ్రహించింది.

"నాయనా. సుబుద్ధీ ! ఏమిట్రా కలవరిస్తున్నావు. ఇంత రాత్రయింది. అది కలవరింపా లేక మెలకువగానే మాట

సుప్రీంకోర్టు ఉత్తర్వు అమలులో చిక్కులు

తాత్కాలిక ప్రమోషన్ పొందిన ఉద్యోగుల తిరుగుబాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13:

రిటైరయిన ఉద్యోగులను తిరిగిఉద్యోగాలలో చేర్చుకొనడానికి సంబంధించిసుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాన్ని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చిక్కులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

రిటైర్మెంట్ వయస్సును 60 ఏళ్ళకు తగ్గించినందువల్ల రిటైరయిన వారిస్థానాలను అవసరాన్నిబట్టి క్రింది వారికి తాత్కాలిక ప్రమోషన్లు ఇచ్చి భర్తీ చేశారు. అయితే సుప్రీం కోర్టు ఆదేశం వల్ల తిరిగి వీరిని రివర్ట్ చేసి, క్రింది పదవులకు పంపవలసి వస్తోంది. ప్రమోట్ అయినవారు రివర్షన్‌కు అంగీకరించడం లేదు. అవసరమైతే కోర్టుకు వెళ్ళడానికి కూడా వారు సిద్ధపడుతున్నారు. తమను రివర్ట్ చేస్తే, కోర్టుకు వెళ్ళడలవి నట్లు యిటీవల ప్రమోట్ అయినడిప్యూటీ కార్యదర్శులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలియజేసినట్లు కూడా తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశం మేరకు సుమారు 25 మంది డిప్యూటీ సెక్రటరీలకు, మరో 25 మంది అసిస్టెంట్ సెక్రటరీలకు ఉద్యోగాలుఇవ్వవలసివస్తోందనీ,ఇంగువల్ల దాదాపు ఎనభైమంది అసిస్టెంట్ సెక్రటరీలకు రివర్షన్ రాగలదనీ తెలుస్తోంది. రాష్ట్రంలో మొత్తంమీద 120 మంది డిప్యూటీ కలెక్టర్లకు, వందమంది డిప్యూటీ తహసీల్దార్లకు, ఎనభై మంది డిప్యూటీ పోలీసు సూపరింటెండ్లకు తిరిగి ఉద్యోగాలుఇచ్చే పరిస్థితి ఏర్పడినట్లుకూడా తెలుస్తోంది. అయితే రివర్ట్ అయిన వారు కోర్టులకు వెళ్ళదమో, సెలవుపెట్టడమో తప్పదని అంటున్నారు. ఒకటిన్నర సంవత్సరాలనుంచి ప్రమోట్ అయిన పదవులలోవుంటూ, తిరిగి పాత పదవికి పోవడం ఎవరికీ ఇష్టంలేదు. స్వయంగా అయితే యీ పదవులలోని వారిని తిరిగి తెలియజేసినట్లు కూడా తెలుస్తోంది. వరకే ఖాయం చేయవలసి వస్తోంది. కాని సుప్రీంకోర్టు తీర్పు కొందరికి ప్రమోషన్ ఇచ్చారు. మరికొందరికి 37వ నర్వీస్ నిబంధన క్రింద ప్రమోట్ చేశారు. మరికొందరికి తీర్పుకులోబడి అన్ని వరకు లేకుండా, 10 (ఎ) (1) నిబంధన క్రింద ప్రమోషన్ ఇచ్చారని తెలుస్తోంది. ఎ నిబంధన క్రింద ప్రమోట్ అయినా అది తాత్కాలికమైనదే. కాని ఇక్కడ ఒకచిక్కు వస్తోంది. సుప్రీంకోర్టు 37వ నిబంధన క్రింద ప్రమోట్ అయిన ఉద్యోగులస్థానే పాతవారిని నియమించాలని పేర్కొన్నది. ఇందువల్ల ఆ నిబంధన ప్రకారం ప్రమోషన్ ఇచ్చిన వారిని రివర్ట చేయాలని, 10 (ఎ)(1)కింద ప్రమోట్ అయినవారిని రివర్ట్ చేయాలనీ కొందరు వాదిస్తున్నారు, కాని యీ రెండూ నిబంధనల ప్రకారం ప్రమోట్ చేయవలసి ఉన్నదంటు న్నారు. కాని సుప్రీంకోర్టు తీర్పు కు లోబడి ప్రమోషన్ ఇచ్చారు. ఇది లోనూ 37 వ నిబంధన క్రింద పనిచేసే వారికే హెచ్చుబలం ఉన్నదనీ. అలాంటి వారిని తీసివేసి. 10 (ఎ) వారిని ప్రమోషన్‌లో ఉంచడం సరికాదనీ మరికొందరు అంటున్నారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా సుప్రీంకోర్టు ఉత్తర్వు ప్రకారం వియమించదలచే వారికోసం మూవర్ స్యూమరీ పోస్టులు ఏర్పాటు చేయాలని కొందరు సూచిస్తున్నారు.

అయితే అదనపు పోస్టుల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించే సూచనలు కనిపించడంలేదు. ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం అంతమాత్రంగానే ఉంది. జీతాల బిల్లులను డు. 2 వేలకు మించని ఇతర బిల్లులను మాత్రం పే అండ్ అకౌంట్స్ వారు పాస్ చేస్తున్నారు.

ఈ పరిస్థితిని త్రికభ్య సంపుటంచేయడం, మూడు రోజులలో ఏ విధంగా పరిష్కరిస్తుందో చూడవలసి ఉంది.

అందులపై కెటింగ్; రాజ్‌భవన్ వద్ద అల్లరి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందులతో సహా కొందరు వికలాంగులు తమ కోర్కెల సాధనకై సోమవారం రాజ్‌భవన్ సచివాలయాల వద్ద పికెటింగ్ జరిపారు. తత్ఫలితంగా ఆర్డర్లపై కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

కోర్కెలను తెలుసుకొనేందుకు వెళ్ళిన ఇద్దరు పత్రికా విలేఖరులను పికెటింగ్ జరిపిన వారిలో కొందరు కొట్టినట్లు తెలిసింది, అంతేగాక అందులు కొందరు తమ చేతుల్లోని లాఠీలను జిలంబదంతో కొందరు పోలీసులకు గూడా దెబ్బలు తగిలినట్లు, అనంతరం పోలీసులు స్వల్పంగా లాఠీ ఛార్జి చేసి 61 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నట్లు ప్రత్యక్షసాక్షి చెప్పాడు. అయితే తాము లాఠీఛార్జి చెయ్యలేదనిగులను పోలీసు అధికారి ప్రతినిధికి చెప్పారు.

రాష్ట్ర వికలాంగుల సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. నారాయణ ఇచ్చిన కరపత్రంలో తమకోర్కెల గూర్చి అనేక విజ్ఞప్తులు, కాలు ముఖ్యమంత్రికి సమర్పించినా అయన ఎటువంటి కార్య తీసుకోలేదని పేర్కొన్నాడు.

తమ కోర్కెలలో కూడిన వినతిపత్రాన్ని గవర్నరుకు సమర్పించడానికి వికలాంగులు రాజ్‌భవనానికు వెళ్ళినట్లు తెలిపింది. అయితే ముందుగా వారు గవర్నర్ వద్ద అనుమతి తీసుకోలేదని పోలీసు అధికారి చెప్పాడు.

అయితే పోలీసులు జరిపిన లాఠీఛార్జిలో అంజయ్య, మారెయ్య అనేవారు తీవ్రంగా గాయపడ్డారనీ, 300 మందిని పోలీసులు అరెస్టు చేశారని పికెటర్లలో ఒకడు తెలిపాడు.

వృద్ధాప్య పెన్షన్‌లను పెంచడం వికలాంగులకు డు. 30 నుండి డు. 100 కు పెంచాలనీ, వికలాంగుల నిరుద్యోగ భృతి డు. 60 లను అన్ని రకాల వికలాంగులకు వర్తింపచేయాలనీ, గ్రామాలలో నివసిస్తూ వ్యవసాయంలో ఉత్పత్తిరత పొందిన వారికి అయిదు ఎకరాల భూమికి పట్టాలు ఇచ్చి, అవసరమైన డబ్బు సౌకర్యం కల్పించాలని వికలాంగులు కోరుతున్నారు.

రాజ్‌భవన్ వద్ద పికెటింగ్ జరిగిన అనంతరం కోఠిలోని ఆంధ్ర సచివాలయ ప్రధాన ద్వారం వద్ద కొంతసేపు రోడ్డుపై బైఠాయింపు జరిపారు.

23 మంది మృతి

అహమ్మదాబాద్, మే 13:

కార్మికులను తీసుకువెడుతున్న ఒక బస్సుకు బోల్తా కొట్టగా 23 మంది మరణించారు. వారిలో స్త్రీలు, పిల్లలు కూడా ఉన్నారు.

కల్తీనేరానికి 6 నెలల జైలు

కర్నూలు, మే 13

వేడుకనగ నూనెలో కల్తీ చేసి అమ్మిన నేరానికి జి. సులక్షణ, ఎస్ వి. నారాయణకు కర్నూలు మునిసిపల్ ఎస్టాబ్లిషమెంట్ మేజిస్ట్రేట్ శ్రీకాయిలు ఆదునెలలు కారాగార వాసశిక్ష, వేయి రూపాయల జరిమానా విధించారు.

మరో కేసులో గోదుమపొట్టు ఎక్కువగా కలిపి అమ్మినందుకు ఎ. అహమ్మద్‌కుకూడా అయన 6 నెలలు కఠినశిక్ష, వేయి రూపాయల జరిమానా విధించారు.

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి.వి. మోహనరెడ్డి వాదించారు. మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎం, వెంకోబన్న, శ్రీ ఎస్.ఎ. బాబర్ యీ కేసులు పట్టుకున్నారు.

లాంగోవాల్ రాజీనామాతో సన్నగిల్లిన పరిష్కారావకాశాలు

న్యూఢిల్లీ, మే 13:

అకాలీదళ్ నాయకుడ్వాన్ అతివాదులకు దాదాపుగా అప్పగించే పద్ధతిలో మితవాదిగా పరిగణించబడే సంత్ లాంగోవాల్ అధ్యక్షపదవికి రాజీనామాచేయటం, అదే సమయంలో ఉగ్రవాదులు పంజాబ్‌లోనే కాక ఢిల్లీలో సహా పలువురు రాష్ట్రాలలో పథకం ప్రకారం ఒకేసారి బాంబు పేలుళ్ళు సృష్టించటంతో పంజాబ్ సమస్యకు శాంతియుత పరిష్కారం సాధించడం అత్యంత కష్టసాధ్యం కాగలదని అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

ఉగ్రవాదులు తిరిగి దౌర్జన్య కాండకు పూనుకోగలరని రహస్య సమాచార వర్గాలు ముందుగానే హెచ్చరించాయి. అయితే ఈ హింసాకాండ పంజాబ్ వెలుపలి ప్రాంతాలకు విస్తరించడం, పథకం ప్రకారం అనేక ప్రాంతాలలో ఒకేసారి జరగడం అధికారులను ఆశ్చర్యపరిచింది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, మే 13:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

నియ్యం:		
మసూరి కొత్తది	డు.	340-00
పాతది	డు.	400-00
హంస పాతది	డు.	250-00
కొత్తది	డు.	240-00
తొన్నలు తెల్లది	డు.	220-00
నల్లది	డు.	135-00
మొక్కతొన్నలు రోలర్	డు.	160-00
రాగులు	డు.	130-00
సజ్జలు	డు.	140-00
జొన్న	డు.	325-00
వర్షతి	డు.	220-00
మామిడిగింజలు:		
ఆముదాలు	డు.	378-00
నువ్వులు	డు.	825-00
మిరప మేలిరకం	డు.	1650-00
దనియాలు	డు.	770-00
పసుపు కొమ్ములు పొట్టివి	డు.	980-00
ఉల్లిపాయలు	డు.	70-00
చింతపండు	డు.	830-00
అనకాపల్లి బెల్లం	డు.	350-00
విజాయవాడ	డు.	285-00
కూరగాయలు 10 కేజీల చొప్పున		
హిస్సాంగంజ్:		
బంగాళాదుంపలు	డు.	17-00
టమాటాలు	డు.	20-00
బెండకాయలు	డు.	42-00
వంకాయలు	డు.	18-00
పచ్చిమిర్చి	డు.	42-00
సబ్జిమండి:		
బంగాళాదుంపలు	డు.	14-00
టమాటాలు	డు.	34-00
వంకాయలు	డు.	17-00
పచ్చిమిర్చి	డు.	38-00
వంట్లమార్కెట్ ధరలు:		
అరటి (పచ్చని) గెల	డు.	23-00
మోసంబి (100కి)	డు.	100-00
సపోటా	డు.	50-00
యాపిల్స్ (వంద)		
కశ్మీరాలు	డు.	130-00
రాయల్ డెలీషియస్	డు.	250-00

కోడిగుడ్ల ధరలు

విక్రయం ధర నూటికి

హైదరాబాదు ధర	డు.	36-00
విజయవాడ ధర	డు.	34-00
విశాఖపట్నం ధర	డు.	38-00
నెల్లూరు	డు.	37-50

వెండి, బంగారు ధరలు

బొంబాయి మే 13:

వెండి ఆరంభధర	డు.	4100-00
ముగింపు ధర	డు.	4075-00
స్టాండర్డు బంగారం	డు.	2195-00
ముగింపు ధర	డు.	2190-00
22 కారెట్ల బంగారం	డు.	2012-00
ముగింపు ధర	డు.	2007-00

ప్రభుత్వ, ప్రయివేట్ బి.యిడి. కాలేజీలకు ప్రవేశ పరీక్ష

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13:

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బి.యిడి. కళాశాలల్లో ప్రవేశాలకై 85-86 విద్యా సంవత్సరం నుండి ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించింది.

బి.ఇడి. కరస్పాండెన్స్ కోర్సులకు కూడా వర్తించే ఈ ఉమ్మడి పరీక్షలు నిర్వహణకు ఒక బోర్డును ఏర్పాటుచేయడం జరిగిందనీ, ఈ విద్యా సంవత్సరం జరిగే పరీక్షను ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహిస్తుందని విద్యాశాఖ మంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు తెలియజేశారు.

శ్రీ ముద్దుకృష్ణమ నాయుడు సోమవారం సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో 20 ప్రైవేటు, 7 ప్రభుత్వ బి.ఇడి. కళాశాలలు ఉన్నాయనీ, వీటిలో మొత్తం 3,200 సీట్లు ఉన్నాయని చెప్పాడు.

గత లో ఏ విశ్వవిద్యాలయం పరిధిలో బి.ఇడి. కళాశాలకు ఆయా విశ్వవిద్యాలయాలే ప్రవేశ పరీక్షలను నిర్వహించేవనీ. ఈ పరీక్షలో ప్యాసైన వారిలో యోగ్యతను బట్టి ప్రభుత్వ కళాశాలలో ప్రస్తుతం కరీంనగర్, అదిలాబాదు, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం, గుంటూరు, విశాఖపట్టణం జిల్లాలలో బి.ఇడి. కళాశాలలు లేవని అయన ఒక ప్రశ్నకు బదులు చెప్పాడు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 18 బి.ఇడి. కళాశాలలకు ఇచ్చిన గుర్తింపును తమ ప్రభుత్వం రద్దు చేసిందనీ, ఆ కళాశాలల యాజమాన్యాలు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నాయనీ, ఆంధ్రా, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల పరిధిలోని 11 కళాశాలలు అనధికారికంగా నడుస్తున్నాయని మంత్రి చెప్పాడు, ప్రభుత్వం ఈ విషయంలో కోర్టులో అఫిడవిట్ వేయాలను కుంటోందన్నాడు.

అనుమతిలేని సంస్థలపై చర్యలు

ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలు, కళాశాలలు నడిపే విద్యాసంస్థలపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోగలదని విద్యామంత్రి హెచ్చరించాడు.

ఒకటినుండి పదవతరగతి వరకు అవసరమైన 2కోట్ల 50లక్షల పాఠ్యపుస్తకాలు ఇప్పటికే సిద్ధమైనాయనీ, మరోకోటి పుస్తకాలు తయారుకావలసి ఉన్నదనీ శ్రీ నాయుడు చెప్పారు 82 ప్రవేటు ముద్రణాలయాలలో 90 లక్షల పాఠ్యపుస్తకాలు ప్రచురిం పబడుతున్నాయన్నాడు, వాడు ఇప్పటికే 8లక్షల పుస్తకాలు ముద్రించి ఇచ్చారన్నాడు. గత సంవత్సరం 1కోటి 90లక్షల పాఠ్యపుస్తకాలే అమ్మకం అయ్యాయన్నాడు.

నోటు పుస్తకాలను గూర్చి మంత్రి ప్రస్తావిస్తూ, రెండుకోట్ల నోట పుస్తకాలు అవసరంకాగా, 1 కోటి 40 లక్షల పుస్తకాలు తయారయ్యాయనీ, మరో 60 లక్షలు తయారు కావలసి ఉన్నాయని చెప్పారు. రోజుకు 4 లక్షల పుస్తకాలు ముద్రింపబడుతున్నాయని చెప్పాడు.

కేంద్ర ప్రభుత్వం 9 వందల టన్నుల కంటోలు కాగితం ఇస్తే మొత్తం నోటు పుస్తకాలు ముద్రణ పూర్తవుతుందని చెప్పాడు.

1 నుండి 5 తరగతులవరకు గల పుస్తకాలను పాఠశాలల డివ్యూటీ ఇన్‌స్పెక్టర్లు 6 నుండి 10 తరగతుల వరకు గల పుస్తకాలను సహకార శాఖకుచెందిన "ఫెడ్‌కాస్" ద్వారా అమ్మకం జరుగుతుంది.

ప్రజాసమస్యలపట్ల శాంతియుత ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13

వర్షీయ శ్రీమతి ఇందిరాగాంధి 1917లో కష్టకాలంలో ఉండగా అమెవెంట ఉన్న కాంగ్రెస్‌వాదులకు పి. సి. సి. కార్యవర్గంలో మరింత ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి ఉంటలసిందని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం నేడు అన్నాడు.

పి. సి. సి. కార్యవర్గంగురించి అభిప్రాయం తెలపాలని విలేఖరులు కోరగా అయన ఈ విధంగా వ్యాఖ్యానించాడు.

తెలుగుదేశం ప్రభుత్వం పనిచేసిన కాంగ్రెస్ వాదులెవరు సంవత్సరం పాటు విమర్శించకూడదని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు విధించిన ఆంక్షపట్ల అయన హర్షం ప్రకటించాడు. అయితే కాంగ్రెస్ వాదులు ప్రజాసమస్యల పట్ల శాంతియుత ఆందోళన చేపట్టాలని ప్రజాసమస్యలు పట్టనట్లుగా ఉండడానికి నీలులేదని అయన చెప్పాడు,

కేంద్ర నిర్ణయం ఆశ్చర్యకరం

కాసనమండలి రద్దుకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఆశ్చర్యకరమని మండలిలో కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్ పార్టీ ఉపనాయకుడు శ్రీ కె. కేశవరావు నేడు పేర్కొన్నాడు.

ఏప్రిల్ 30వతేదీన జరిగిన కాసనసభ సమావేశానికి ఒకరోజు ముందు రెండు సభల వ్యవస్థకు కట్టుబడిఉంటామని తీర్మానాన్ని వ్యతిరేకించాలని రాష్ట్రపార్టీకి సలహా ఇచ్చిన కేంద్రం మనసు మార్చుకొని ఒప్పుకోవాలని నిర్ణయించడం దిగ్భ్రాంతిని కలిగిస్తున్నదని ఆయన విలేఖరులతో చెప్పాడు.

కౌన్సిల్ రద్దు విషయంలో రాష్ట్ర పార్టీ నాయకులను కేంద్రం అంధకారంలో ఉంచిందని, తెలుగుదేశం పార్లమెంటరీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర చేసిన ప్రకటన వల్లనే ప్రధాని టి.డి. ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవర్తించనున్నారని తెలిసిందనీ అదే నిజమైందని ఆయన అన్నాడు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలతో సత్సంబంధాలు కలిగి ఉండటం మంచిదేనని అంతమాత్రాన విధానాలను, కార్యక్రమాలను ఒదులుకో గూడదని ఆ విధంగా చేస్తే ప్రతిపక్షాలు బలహీనతగా పరిగణిస్తాయని అయన చెప్పాడు.

పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పూర్తిగా దెబ్బతింటున్నదని వెంటనే కేంద్ర పార్టీలోనూ, రాష్ట్ర పార్టీల్లోనూ ఈ విషయం గురించి సమీక్ష చేయాలని అయన కోరాడు.

బస్ ఛార్జీల పెంపునకు నిరసన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13:

రాష్ట్రంలో ఆర్టీసీ బస్ చార్జీల పెంపును నిరసిస్తూ నగర యువజనత సోమవారం హైదరాబాదులో ఊరేగింపు జరిపి సచివాలయం వద్ద ధర్నా జరిపింది.

నగర యువజనత అధ్యక్షులు శ్రీ వి. విజయకుమార్, ఇతర నాయకులు సర్వశ్రీ సంతోష్‌కుమార్, ఆర్. అశోక్, అర్జున్ రెడ్డి ఆర్. రామేశ్వర్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు సమర్పించిన వినతి పత్రంలో ఉద్యమం తీవ్రరూపం దాల్చకముందే ఈ విషయంలో జోక్యం చేసుకొని బస్ చార్జీల పెంపునను నిలుపు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాడు.

నగర యువజనతా కార్యకర్తలు కోఠి నుండి సచివాలయం వరకు ఊరేగింపుగా వచ్చారు.

రాష్ట్రరోడ్ రవాణా సంస్థ ఎకతపక్షంగా బస్ చార్జీలను పెంచడం అన్యాయమనీ, ఇందువల్ల సామాన్య ప్రజానీకంపై అధిక భారంపడి వారిజీవన ప్రమాణాలు మరింతగా దిగజారిపోతాయని యువ జనతా ముఖ్యమంత్రికిసమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నది.

బస్‌చార్జీలను పెంచడంతో ఆర్టీసీ వారు ఇతర చర్యల ద్వారా పొదుపుచేసి ఉండవలసిందని యువజనతా అభిప్రాయపడింది. ఇతర రాష్ట్రాలకన్నా మన రాష్ట్రం ప్రతిఒక్క సీటుపై పన్ను అధికంగా ఉన్నదనీ, దానిని తగ్గించాలని ఆ వినతిపత్రంలో డిమాండ్ చేయడం జరిగింది

ఆర్టీసీలో ముఖ్యంగా స్టోర్స్, విడిభాగాలు, కొనుగోలు, డీసెల్ వినియోగంపై ఖర్చులను తగ్గించి, పొదుపు పాటించాలనీ, సమాజంలోని కొన్ని వర్గాలకు ముఖ్యంగా విద్యార్థులకు, ఉద్యోగులకు ఇచ్చే రాయితీల మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసికి ఇస్తే నష్టాలను కొంత మేరకు భర్తీ చేయవచ్చునని ఆ వినతిపత్రంలో సూచించడం జరిగింది.

రాష్ట్రపోలీసులకు 2400 ఇళ్లు

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, మే 13

రాష్ట్రంలో పోలీసులకోసం 2400 గృహాలను నిర్మించేందుకుప్రయత్నాలుకొనసాగుతున్నాయనిరాష్ట్రపోలీసుగృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జగన్మోహన్ తెలిపాడు.

నిన్నరాత్రి అంబర్‌పేటలో పోలీసు బాలురసంస్థహాస్టల్‌ను హైదరాబాద్ సిటీఅభివృద్ధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జె. ఎస్. దేవిడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీ దేవిడ్ ప్రసంగిస్తూ ఈ హాస్టల్ నిర్మాణంకొరకు తమ సంస్థ లక్షరూపాయలను విరాళంగా ఇచ్చిందనీ, అదేవిధంగా ఇప్పుడు ప్రతిఇటికకు రెండు పైసల సౌకర్యాన్ని కూడా తమ సంస్థ కలిగిస్తుందని చెప్పారు.

ఈ హాస్టల్‌లో 35 మంది బాలురకు ప్రస్తుతం వసతిసౌకర్యం కల్పించినట్లు శాంతిభద్రతల ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ రంగిశెట్టి నాయుడు తెలిపారు.

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగం మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జి. ఎస్. సల్దానా సభకు అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్‌లో త్వరలో సైనిక పాలన అంతం

లండన్, మే 13:

పాకిస్తాన్‌లో సైనిక పాలన కొన్ని మాసాలలో అంతమవుతుందని ప్రధాని మహ్మదిఖాన్ జూనెజో యిక్కడ పత్రికల వారికి చెప్పాడు.

ప్రెసిడెంట్ జియా బర్మా, దక్షిణ కొరియా దేశాల పర్యటకు బయలుదేరి నప్పుడు శ్రీ జూనెజో ఈ విషయాన్ని చెబుతూ సైనిక పాలన ఎత్తివేయడంలో తుది నిర్ణయం ప్రెసిడెంట్ జియాదే అని వివరించాడు.

జూలియ అసెంబ్లీ ఈ నెల మూడో వారంలోనో, నాల్గోవారంలోనో సమావేశమవుతుందనీ, రెండువారాల్లో పనిచేస్తే అర్థిక సంవత్సరానికి జాతీయ బడ్జెట్ ప్రకటించడం జరుగుతుందని అయన చెప్పాడు.

ప్రతిపక్షాలకు రంగా సూచన

(1 వ పేజీ తరువాయి)

(కాంగ్రెస్-ఐ) కోరాడు. నీళ్ళుఅంతా అకాలీదళ్‌కారనీ, నీళ్ళకాలు తగవివిషయంలో తీవ్రవాదాన్ని ఖండించాలన్నాడు. అకాలీలు భారత వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక పదాలు వినుపడిస్తూ, చర్చలకు రాకపోవడం పట్ల శ్రీ రంగా విచారం వ్యక్తం చేశాడు.

శ్రీ మాధవరెడ్డి (కె.డి.) తీవ్రవాదులకు వ్యతిరేకంగా ఒక్కటిగా పనిచేయాలని అన్నారు. అంగరంగ భద్రత శాఖను ఎర్పాటు చేసి శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతను పూర్తిగా దానికి అప్పగించాలని అన్నాడు, పంజాబ్ సమస్య పరిష్కరించడంలోనూ, తీవ్రవాదులను రక్షించడంలోనూ తెలుగుదేశం పార్టీ సహకారం ప్రభుత్వానికి ఉంటుందన్నాడు.

తీవ్రవాదులు చేసే అకాలీలకుగానీ, మరెవరికిగాని సానుభూతి లేదనీ, కనుక పంజాబ్ సమస్యను తీవ్రవాదుల కార్యకలాపాలనుంచి వేరుచేసి వ్యవహరిస్తే బాగుంటుందని శ్రీ మాధవరెడ్డి అన్నారు,

అకాలీలలో రెండు వర్గాలు

(1 వ పేజీ తరువాయి)

మందిదికాదు. ఇదొక్కటే సమస్య అన్నట్లుగా ప్రవర్తించరాదు" అని శ్రీ రాజీవ్ గాంధి ప్రతిపక్షాల నుద్దేశించి అన్నారు.

మహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన దేశంలో హింసాయుత ధోరణి కలదని అహింసాయుత ధృక్పథాన్ని అలవరచుకోడానికి గుండె ధైర్యం, సాహసం కావలసి ఉంటుందని ప్రధాని శ్రీ రాజీవ్ అన్నారు.

అకాలీదళ్‌లో రెండు వర్గాలున్నాయనీ, ఒక వర్గం పంజాబ్ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని చూస్తే, వేరొక వర్గం రాష్ట్రాన్ని దేశం నుండి విడగొట్టాలని చూస్తోందని, ఈ రెండవవర్గం తాను మనసున్న సాధన సంపత్తితో పోరాడవలసి ఉందని, ఆ పని మాత్రం చేస్తానని ప్రధాని నొక్కి వక్కాణించాడు.

స్వర్ణ దేవాలయంలోకి అయుధాలు ఎట్లా చేరాయని అడిగా, ఎస్. జి. పి. సి. కి చెందిన అహారు పదార్థాలు తీసుకొచ్చే వ్యానులలో వస్తున్నాయని ప్రధాని జవాబిస్తూ, ఎవో కొన్నిచోటికి మనం కొంత నష్టపోయి చేసుకుందామని ఊరుకుంటే అయుధాలు స్వర్ణదేవాలయానికి ఎస్. జి. పి. సి. పూర్తి అనుమతి లేకుండే చేరవన్న వాస్తవ విషయం మాత్రం మరువకూడదని అయనచెప్పారు.

దోపిడీలు

(1 వ పేజీ తరువాయి)

తెలిపారు. ఇదిఇలా ఉండగా ఈ దొంగలే హెచ్. ఎం. టి. కాలనీ వద్ద ఒక లారీని దొంగిలించి మేడ్చల్ రోడ్‌పై వదిలేసి వెళ్ళారని కూడా వారు తెలిపారు. ఈ పద్ధతి ఇలాంటి లారీ దొంగతనాలు ఈ ప్రాంతంలో పరిపాటిగా జరుగుతున్నాయనీ, అయితే దొంగలు ఈ లారీలను ఎక్కడో ఓ చోట వదిలేసి వెళ్తున్నారని పోలీసులు వివరించారు

ఇది ఇలా వుండగా దీనికి రెండు రోజుల ముందు ఉప్పల్ సమీపంలోని కళ్యాణపురిలో కూడా దొంగలు రెండు ఇళ్ళమీదపడి దోచుకున్నారు.

రాత్రి సమయంలో ఇద్దరు మహిళలు తమ ఇళ్ళలో పడుకొని వుండగా నాలుగేసి తులాల విలువ చేసే మంగళ సూత్రాలను తెంపుకొని దొంగలు పారిపోయారని, మరో ఇంట్లో నుంచి పెట్టెలన్నీ బైటకు తెచ్చి పడేసి వెళ్ళారని ఉప్పల్ పోలీసులు పేర్కొన్నారు.

ఈ దొంగతనాలకు పాల్పడిన వారంతా స్థానికులే అయివుంటారనే అనుమానాన్ని పోలీసులు వ్యక్తం చేస్తూ, దొంగల కోసం తీవ్రంగా గాలిస్తున్నామనిచెప్పారు.

ఆర్టీసీ బస్ చార్జీల పెంపునకు నిరసన

రాష్ట్రంలో ఆర్.టి.సి. బస్ చార్జీల పెంపును నిరసిస్తూ నగర యువజనత సోమవారం హైదరాబాద్‌లో ఊరేగింపు జరిపి సచివాలయం వద్ద ధర్నా జరిపినప్పటి చిత్రం. (వార్త 6 వ పేజీలో)

వివాహాలు

కీమవరం తాలూకా అందలూరు వాస్తవ్యులు శ్రీ టి. వి. శ్రీనివాసరావుకు, శ్రీ ఎం. రామచంద్రరావు కుమార్తె చి॥ వెంకట అరిచేలు మంగతాయారుకు ఆదివారం నాడు అందలూరులో వివాహం జరిగింది.

* * *

కాకినాడ మున్సిపల్ కౌన్సిలర్, జర్నలిస్ట్, హిందూ, ఆంధ్రపత్రికల ఏజెంట్ శ్రీ వారణాసి సూర్యనారాయణ కుమార్తె చి. సౌ. కనకలక్ష్మికి, కాకినాడ వాస్తవ్యులు శ్రీ చోడిశెట్టి చంద్రారావు కుమారుడు చి. రామ శ్రీనివాస్‌కు ఆదివారంనాడు కాకినాడలో వివాహం జరిగింది.

పోప్ పర్యటనకు నిరసన

నెదర్‌లాండ్స్, మే 13:

నెదర్‌లాండ్స్‌లో పోప్ పర్యటనకునిరసనగా ప్రదర్శకులు పోప్ జాన్‌పాల్‌కారుపై రాళ్ళు దువ్వారు. పోలీసులపై తిరగబడ్డారు.

"కళా మంగళ"

ఆంధ్ర ప్రదేశ్ సంస్కృతి దస్తత్వాన్ని తెలియజేయు కార్యక్రమము.
ప్రతి మంగళవారం రవీంద్ర భారతిలో
ఈ కార్యక్రమంలో సంగీత, జానపద కళలు, నృత్యం, నాటకం, సాహిత్య/పద్య/రంగాలకు సంబంధించి పుటాయి.
1985 మే 14 మంగళవారం
సా॥ 6.00 గంటలకు రవీంద్ర భారతిలో
"రంగసింహ" కీ. శే. నేమూరి గగ్గయ్య గారి
జయంతోత్సవం సందర్భంగా
శ్రీ లక్ష్మీ గణపతి నాట్యమండలి, వేమూరు వారిచే
"సతీ సావిత్రి"
నాటక ప్రదర్శన
ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో.
అందరికీ ఆహ్వానము

DIPR No. 1007/Adl/C2/85

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderab

వాణిజ్య బాంకుల నిర్లక్ష్యం: కలెక్టర్ తీవ్ర విమర్శ

నల్గొండ, మే 13:

గ్రామోదయ పథకం అమలును పరిపక్వత్యాలు కల్గిన్నట్లు చేస్తున్నందుకు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కె. గోయల్ జిల్లా సంప్రదింపుల సమావేశంలో తీవ్ర ఆసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పథకం క్రింద 650 మందికి బ్యాంకు రుణాలు కేవలం 380 మందికి మాత్రమే రుణాలు మంజూరు చేశారు. వారిలో మళ్ళీ 198 మందికే రుణాలు విడుదల చేశారు. రుణాలు మంజూరు కాగానే పథకం అమలవుతుందని కలెక్టరు సూచించారు. గ్రామోదయ పథకం మినహా మిగతా అభివృద్ధి రంగాలకు వివిధ బ్యాంకులు లక్ష్యాన్ని మించి రుణ సౌకర్యం అందించడం కలెక్టరు హర్షం వ్యక్తం చేశారు. మొత్తం 25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా వారు 22 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

నల్గొండ జిల్లాలో 1984-85 సంవత్సరంలో గ్రామోదయ పథకం క్రింద ఎంపిక చేసిన 200 మంది అభ్యర్థులకు 50 మంది చొప్పున వివిధ రకాల పరిశ్రమల నిర్వహణ శిక్షణ అందింపజేస్తామని, ఈ కార్యక్రమాన్ని హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తి మండలి విస్తరిస్తుందని నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ ఎ. కె. గోయల్ తెలియజేశారు. ఈ శిక్షణను 15 రోజులపాటు ఇస్తారు. మొదటి 50 మంది అభ్యర్థులకు శిక్షణ శుక్రవారంతో మే 25 తేదీన ప్రారంభమైంది. ఈ శిక్షణ మే 42 వ తేదీ వరకు కొనసాగుతుంది. మిగతా అభ్యర్థులకు సూర్యాపేట మిర్యాలగూడా, నల్గొండ పట్టణాలలో మే, జూన్ మాసాలలో శిక్షణను ఇస్తారు.

క్రీడలలో విజేతల అభినందన

రాష్ట్రస్థాయి పిల్లలాంగుల క్రీడల పోటీలలో 42 పతకాలు గెల్చుకొని రాష్ట్రంలో మూడో స్థానాన్ని పొందిన జిల్లా పిల్లలాంగుడను అభినందించడానికి నల్గొండలో సమావేశం జరిగింది. పిల్లలాంగుడలో 26 వ ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు జరిగాయి.

జిల్లా పోలీసు సంబంధ శాఖాధికారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో క్రీడా సంచాలకుడు శ్రీ కె. జగపాల్ రెడ్డి పతకాలు గెలుచుకున్న క్రీడాకారులను ప్రశంసించారు. జిల్లా పిల్లలాంగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంజిరెడ్డి సమావేశ కార్యక్రమాలను వివరించారు. సంఘ ప్రతినిధి శ్రీ పురుషోత్తమరావు తమ సమస్యలను విద్యుదీకరణ ప్రభుత్వ వృత్తికి తేలాలని సామిక సంక్షేమ శాఖ అధికారిని కోరారు. సామిక సంక్షేమ శాఖ అధికారి శ్రీ రామస్వామి, యిరదులు ప్రసంగించారు.

7 వ పతరగతి పరీక్ష

నల్గొండ జిల్లా నుంచి ఏడో తరగతి నమూనా పరీక్షలకు 28 832 విద్యార్థులు హాజరు కాగా 19.541 మంది పాస్ అయ్యారు. విద్యార్థులు 16 628 మంది పరీక్షలు రాయగా 13.514 మంది పాస్ అయ్యారు. పరీక్షలకు హాజరైన 7,204 మంది విద్యార్థినులలో ఆరువేల మంది నెగ్గారు.

అదనంగా పామోలిన్ నూనె

నల్గొండ జిల్లాలో ప్రభుత్వం అదనంగా పామోలిన్ నూనె పంపిణీ చేసినందున మే నెలలో రేషన్ కార్డుంపై పట్టణ ప్రాంతాల్లో 5 కిలోల చొప్పున, గ్రామ ప్రాంతాల్లో 4 కిలోల చొప్పున పామోలిన్ నూనె పంపిణీ జరుగుతుందని జాయింట్ కలెక్టరు శ్రీ ఎం. శరభయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

8 కాలనీలకు విద్యుత్

సంగారెడ్డి, మే 13:

మెదక్ జిల్లాలోని బలహీన వర్గాల కాలనీల్లో ఇంటింటా దీపం పథకం క్రింద 5 షెడ్యూలు కులాల కాలనీల్లోను, 3 తదితర బలహీనవర్గాలకు చెందిన కాలనీల్లోనూ విద్యుద్దీకరణ సదుపాయం చేశారు. 1981-85 లో 2 000 వ్యవసాయ పంపుసెట్లు విద్యుదీకరించాలని లక్ష్యం కాగా 2.136 పంపుసెట్లు విద్యుదీకరించారు. 225 ఇళ్ళకు విద్యుద్దీకరణ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యం కాగా 69 ఇళ్ళకు కనెక్షన్లు యిచ్చారు. 2 షెడ్యూలు తెగల కాలనీలు విద్యుదీకరించారు. వీరికి సంబంధించిన 123 వ్యవసాయ సర్వీసులకు విద్యుద్దీకరణ కనెక్షన్లు యిచ్చారు. సంగారెడ్డిలో స్థానిక డివిజనల్ ఇంజనీరు ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

గద్వాలలో తెలుగు సాంస్కృతికోత్సవాలకు అసిస్టెంట్ కలెక్టరు శ్రీ లింగరాజ్ ప్రొజెక్టర్ హిజ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం. చిత్రంలో ఉత్సవాల నిర్వాహకులు శ్రీ పాగా పుల్లారెడ్డి ఉన్నారు.

6 ఎళ్ళకైనా ఇళ్ళు కట్టని స్థితి

ఆలేరు, మే 13:

ఆలేరు తాలూకా పాముకుంట గ్రామంలో హరిజనులు, ఇతర బలహీనవర్గాలకు చెందిన 96 మందికి ఆరు సంవత్సరాల క్రితం ఇళ్ళస్థలాలపట్టాలిచ్చారు. ఇంతే యింతవరకు యిళ్ళ పని ప్రారంభం కాలేదు. వెంటనే పని ప్రారంభించాలని ఆలేరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ గోదే రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయం అధికారుల దృష్టికి తేగా లాభనష్టాలు బాధ్యతగల చెల్లింపు జరుగుతుందనే నిర్మాణంలో జాప్యం జరుగుతున్నదని తెలిపారు.

వరదస్వామి బ్రహ్మోత్సవాలు

ఆలేరు తాలూకా రింగారెడ్డిపల్లికి సమీపంలో గల వరదరాజపురం నివాసి శ్రీ వరదరాజస్వామి వారి బ్రహ్మోత్సవాలకి విజ్ఞప్తి గత నెల 28 నుంచి ఈ నెల 4 దాకా జరిగాయి. 2వ కల్యాణం, 3వ రథం గరుడసేవ, 5వ విమాన రథోత్సవం జరిగాయి. వేలాది భక్తులు శ్రీ స్వామివారిని దర్శించారు. జాతరనికి ఈ ఆలయం మెదక్ జిల్లాలోని గజవెల్లి తాలూకా పరిహద్దులో ఉన్నా ఆలేరు తాలూకా లోని భక్తుల సంఖ్య ఎక్కువ. ఈ ఆలయానికి శ్రీ చూడా రఘువీరరావు వంశపారంపర్య ధర్మకర్తగా ఉన్నారు. గ్రామానికి రోడ్డు సౌకర్యం ఉన్నా బస్సులు నడవడం లేదు. భువనగిరి నుండి గజవెల్లి వెళ్ళే బస్సులను ఈ క్షేత్రంద్వారా మళ్ళిస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది.

బస్ చార్జీల పెంపు: యువ జనత విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13:

పెంచిన ఆర్టీసీ బస్ చార్జీల వల్ల సామాన్య మానవులపై అదిక భారం పడినందున ఈ విషయాన్ని పునః పరిశీలించవలసిందిగా రాష్ట్ర యువజనత ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మాదవరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ తీవ్ర నష్టాలను పొందడానికి గల కారణాలను తెలుసుకొని, ఆ సంస్థ పరిపాలన సక్రమంగా నిర్వహించ వలసిందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిందిగా శ్రీ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆర్టీసి నష్టాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఈ సంస్థకు సైడ్లు డీజిల్ తగ్గింపు ధరలకు సప్లై చేయాలని ఆయన సూచించారు.

బస్ చార్జీల ధరలు పెంచేముందు రవాణా శాఖ మంత్రి అన్ని రాజకీయ పార్టీల వారితో సమావేశం ఏర్పాటు చేసి, బస్ చార్జీల పెంపువల్ల కలిగే సాధక బాధకాలను తెలుసుకొని ఉండవలసిందని ఆయన అభిప్రాయపడ్డారు.

అంతర్ రాష్ట్ర కార్మిక మండలి: ఇంద్రారెడ్డి సూచన

న్యూఢిల్లీ, మే 13:

వేతనాల మధ్య అసమానతలను తొలగించడానికి వలసలను నిరోధించడానికి వెట్టిదాకిరీ నిర్మూలించడానికి జోనల్ కౌన్సిళ్ళ వంటి అంతర్ రాష్ట్ర కార్మిక మండలులను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఉపాధిశాఖ మంత్రి శ్రీ ఇంద్రారెడ్డి సూచించారు.

ఇక్కడ రాష్ట్ర కార్మిక మంత్రుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రెడ్డి ఈ సూచన చేశారు. కార్మిక సమస్యలను పరిశీలించడానికి సుప్రీం కోర్టు హైకోర్టుల ప్రత్యేక ధర్మాసనాలను ఏర్పాటు చేయాలని కూడా ఆయన సలహా ఇచ్చారు.

విద్యాసంస్థలలో కార్మికుల పిల్లలకు 2 శాతం సీట్లు కేటాయించేటట్లుగా ప్రభుత్వం ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని ఆయన కోరారు.

కార్మికుల సాంఘిక ఆర్థిక సమస్యలను పరిశీలించడానికి ప్రాంతీయ కార్మిక సంస్థలను ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, సమ్మెలు, లాకౌట్లు గణనీయంగా తగ్గుతున్నాయని ఆయన అన్నారు.

పిచ్చిదాని ఘాతుకానికి పసిపాప మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13:

ఉన్మాదిని కుల్వంత్ కౌర్ చేసిన ఘాతుక చర్యకు తీవ్రంగా గాయపడిన సావిత్రి (9) నన్న అర్ధరాత్రి ఉస్మానియా ఆసుపత్రిలో చనిపోయింది.

కాచిగూడ ప్రాంతంలో వరాలు చేసిన మహిళలను పుంజే రెయ్యా హోమ్‌లో నిర్బంధిస్తున్న సావిత్రిని విన్న ఉదయం కుల్వంత్ కౌర్ బెడతో పొట్టమీద పరికొట్టిన చోట్ల కోసి గాయపరచిన విషయం పాఠకులకు తెలిసినదే.

హోం శాఖకు సహాయమంత్రి అరిఫ్ మహ్మద్‌ఖాన్

న్యూఢిల్లి, మే 13:

పరిశ్రమ, కంపెనీ వ్యవహారాల కేంద్ర సహాయ మంత్రి శ్రీ అరిఫ్ అహ్మద్‌ఖాన్ హోం వ్యవహారాల శాఖకు కూడా అదనపు బాధ్యత వహిస్తారని రాష్ట్రపతి భవన్ ప్రకటించింది.

పంచాయతీరాజ్ టీచర్లకు ఎల్. టి. స.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13

మార్చి 25వ తేదీన కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ప్రభుత్వోద్యోగులు అయిన పంచాయతీరాజ్ టీచర్లకు ఎల్. టి.సి. సౌకర్యం కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ సెక్రటరీ జనరల్ శ్రీ మాడ్సు బాలకృష్ణమ్మ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ సౌకర్యం గ్రూపు 1985 సెప్టెంబర్ నుంచి డిశంబర్ వరకు ఉపయోగించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

ఎడ్యుకేషన్ అడ్వాన్స్ 500 చొప్పున ఇవ్వాలని పంచాయతీరాజ్ టీచర్లకు ప్రభుత్వం టీచర్లకు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన వివరించారు.

రాజీవ్ పర్యటనకు రీగన్ ప్రాధాన్యత

వాషింగ్టన్, 13:

భారత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ త్వరలో అమెరికా సందర్శించ నుండటం రెండవసారి తాము అధికారంలోకి వచ్చాక జరుగుతున్న అత్యంత ప్రధానమైన సంఘటనలలో ఒకటిగా అధ్యక్షుడు రీగన్ భావిస్తున్నారు. ఇండో-అమెరికన్ ఫోరమ్‌ను శుక్రవారంనాడు వైట్‌హౌస్‌లో అమెరికా విదేశాంగశాఖ ఉప మంత్రి శ్రీ రాబర్ట్ పెక్ తెలియచేశారు.

భారత్-అమెరికా సంబంధాలు రానున్న సంవత్సరాలలో మెరుగవడానికి పరిస్థితులు చాలా అనుకూలంగా ఉన్నాయని, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ రావడానికి ముందు సాంకేతిక విజ్ఞానం ఇరువైపుల కుదుర్చుకునే ఒప్పందం భారత రక్షణ పరిశ్రమలకు కూడా సహాయ పడేదిగా ఉంటుందని ఆయన అన్నారు.

శ్రీలంకలో తమిళులు, సింహళులకు కూడా ఆమోద యోగ్యమైన పరిష్కారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని సింహళం, భారతీయ అధికారుల మధ్య ఇటీవల జరిగిన చర్చలలో ఏ లాంటి ఇబ్బందీ ఎదురుకాకపోవడం హర్షించదగ్గ విషయం అని అన్నారు.

అణ్వస్త్రాలను పాకిస్తాన్ రూపొందించడం గురించి అమెరికాకు తెలిసిన సమాచారం భారత్‌కు తెల్పిన దానికి విరుద్ధంగా ఉందని, ఈ సమస్యపై ఉద్రిక్తత తగ్గించడానికి భారత్, పాకిస్తాన్ కూర్చుని చర్చించుకోవడం బాగుంటుందని అమెరికా భావిస్తోందని ఆయన అన్నారు.

సంబంధాలు మెరుగు పరచుకోవాలన్న ఉభయ దేశాల కోర్కె పట్ల రెండు దేశాల ప్రభుత్వాలు అతావహంగా ఉండడానికి కారణం లేకపోలేదని, అందుకు అనుకూల పరిస్థితి ఏర్పడి నందునే అమెరికా, భారతదేశాలు తమ సంబంధాలు కొద్ది నెలలు మాత్రంగాక, అనేక సంవత్సరాలపాటు ఈ సంబంధాలు బలపడి కొనసాగాలని ఆశించగలుగుతున్నాయని ఆయన చెప్పారు.

1970 లో భారత ఆర్థిక విధానాలు సరళంకావడం ప్రారంభమై కొత్త ప్రధాని హయాంలో అది వేగాన్ని పుంజుకుంటోందని ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో అది ప్రతి బింబిస్తోందని, దాని ప్రతిధ్వని వాషింగ్టన్‌లో మీకు వినిపిస్తుందని ఆయన అన్నారు.

కనుకనే ఆ ప్రాంతంవల్ల అమెరికా ఇప్పుడు ఎక్కువ శ్రద్ధ చూపుతోంది. అదే భారత్‌తో సంబంధాలు మెరుగు పరచడం కోడానికి ప్రోత్సహిస్తోంది అని రాబర్ట్ పెక్ అన్నారు.

తాము అణ్వస్త్రాలు తయారుచేయడం వల్ల అమెరికాతో తన సంబంధాలు దెబ్బతిన గలవని పాకిస్తాన్‌కు బాగా తెలుసునని ఆయన అన్నారు. దక్షిణ ఆసియాలో ప్రధాన శక్తి వంతమైన భారతదేశంతో కలిసి పోవడానికి, దీర్ఘకాలంమీద సంబంధాలు మెరుగుపరచుకుని ఆ ప్రాంతంలో ఉభయ దేశాలూ కీలకమైన పాత్ర నిర్వహించేందుకు గట్టిగా కృషి జరగాలని ఆయన అన్నారు. వారి ప్రాముఖ్యాన్ని ఒకడు గుర్తించం ఉభయ దేశాలలో కలుస్తోందని అన్నారు.

అందుకు మనం కృషి చేయవచ్చునని అయితే అంత తేలికగా ఇది సాధ్యం గాదని తెలుసని, దక్షిణ ప్రయత్నించడం అవసరమని, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని శ్రీ పెక్ అన్నారు.

తాగిన మైకంలో బావిలో దిగిన వృద్ధుని మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13:

సారా తాగిన మైకంలో బావిలో దిగి అరవై యేళ్ళ వృద్ధుడు నేటి ఉదయం దుర్మరణం పాలయినాడు. ఈ దుర్ఘటన పరూర్‌నగర్ ప్రాంతంలోని కర్మన్‌ఘాట్‌లో జరిగింది.

మంచినీటి బావిలో నీళ్ళు చేదే సమయాన బకెట్ తాడు నుంచి విడిపోయి బావిలో పడిపోయిందని, ఆ బకెట్‌ని తీస్తానంటూ ముత్యాల ఈరయ్య (60) మంచుకు పట్టి బావిలో దిగాడని, బావిలో దిగిన వ్యక్తి మళ్ళీ పైకి రాలేక నీళ్ళలో శవమై తేలాడని పరూర్ నగర్ పోలీసులు తెలిపారు.

మిధానికి రష్యా నుండి పెద్ద ఆర్డరు

హైదరాబాదు, మే 13

మిశ్రధాతు నిగం బల్గేరియా నుండి మొదటి పెద్ద ఆర్డరు సంపాదించింది. దీని విలువ రూ. 20 లక్షలు, టిటానియాల బాడులు, రేకులు, టూబులు తయారుచేసి బల్గేరియాకు ఎగుమతి చెయ్యాలి. మిధాని ఈ ఏడు రూ. 280 లక్షల దాకా వ్యాపారం చేసింది.

ఆర్.టి.సి. ఉద్యోగుల ఊరేగింగు

యాదగిరిగుట్ట, మే 13:

తమ యూనియన్‌ను ప్రభుత్వం గుర్తించినందుకు విజయసూచకంగా యాదగిరిగుట్ట రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు ఈ 10వ తేదీన యాదగిరిగుట్టలో ఊరేగింపు జరిపారు.

పంచాయతీరాజ్ టీచర్లకు ఎల్. టి. స.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13

మార్చి 25వ తేదీన కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ప్రభుత్వోద్యోగులు అయిన పంచాయతీరాజ్ టీచర్లకు ఎల్. టి.సి. సౌకర్యం కలిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ సెక్రటరీ జనరల్ శ్రీ మాడ్సు బాలకృష్ణమ్మ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ సౌకర్యం గ్రూపు 1985 సెప్టెంబర్ నుంచి డిశంబర్ వరకు ఉపయోగించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.

ఎడ్యుకేషన్ అడ్వాన్స్ 500 చొప్పున ఇవ్వాలని పంచాయతీరాజ్ టీచర్లకు ప్రభుత్వం టీచర్లకు ఉత్తర్వులు జారీ చేశారని ఆయన వివరించారు.

గ్రామోద్యోగుల పునర్ నియామక నిబంధనల సడలింపునకు వినతి

కొత్తచెరువు, మే 13:

ఎన్.ఎస్.సి. పాలై 58 సంవత్సరాల లోపు వయస్సుగల గ్రామోద్యోగులందరినీ తిరిగి వారి ప్రాంతాలలో నియమించాలని మంత్రాలయంలో సమావేశమైన గ్రామోద్యోగులు ఒక తీర్మానం ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంటర్ వరకు చదువుకున్న 35 ఎళ్ళ లోపు వున్నవారినే తిరిగి గ్రామోద్యోగులుగా నియమించాలన్న ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని సమావేశం కోరింది. పునర్ నియామకానికి అర్హతలేని వారికి నెలకు వంద రూపాయల నిలుపను మంజూరు చేయాలని తీర్మానించారు.

సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను అమలు పరచ వలసిందిగా ముఖ్యమంత్రిని కోరగలమని సత్యసాయిజిల్లా గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. జానకి రామారావు తెలిపారు.



మహబూబ్‌నగర్‌లో జరిగిన ఆనియత విద్యా సదస్సులో ఆనియత విద్యా ప్రణాళికపై రచింపబడిన పుస్తకాన్ని జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ వై. తిరుమూర్తి ఆవిష్కరిస్తున్న దృశ్యం. జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. భట్టాచార్య, డి. ఇ. ఒ. శ్రీ ఇస్కా వసంతకుమారి చిత్రంలో ఉన్నారు.

అడ్మిషనులు ప్రారంభమయినవి
స్కూలు పునః ప్రారంభం 4 జూన్ 1985

స్థాపన:1962 ఫోన్:22084

శ్రీవిద్యావిహార్ & శ్రీవిద్యావిహార్ పబ్లిక్ స్కూల్

"ఆదర్శ గురుకుల విద్యాసంస్థలు"

అవినాశానందనగర్, కింగ్‌కోఠి రోడ్, గుంటూరు-522006

బ్రాంచి: దాసరి వారి వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2

నర్సరీ నుండి నవతరగతి వరకు ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో తరగతులు ఇరవై మూడు స్కూళ్ళు, కిటకిటలాడి, పబ్లిక్ స్కూళ్ళ స్కాలర్‌షిప్ పరీక్షలు, దేహారాదూన్ మిలటరీ స్కూలు; తాడేపల్లి, సైనిక్ స్కూల్ కాళ్ళ రెసిడెన్షియల్ స్కూళ్ళ పరీక్షలు మొదలగు ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

* స్కూలుకులకు స్కూలు బస్ సౌకర్యము కలదు *

APPLICATIONS ARE INVITED FOR TEACHER POSTS.

భూ సేకరణ ప్రకటన

1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టముచే సవరించబడిన 1894 సంవత్సరపు భూసేకరణ 1వ చట్టములో సెక్షను 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ తాలూకా, సూర్యారావుపేట గ్రామంలో వున్న క్రింద పెద్యూద్దు దాబాలు భూమిని కాకినాడ మున్సిపాలిటీ వారిచే వెడల్పు చేయు మా మెయిన్ రోడ్డుకు కలుపుటకు గాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమై ఉన్నదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించుచున్నందున 1923 సంవత్సరపు 38వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టముచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ భూసేకరణ చట్టములోని 4 (1) వ సెక్షనుయొక్క నిబంధనలననుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీచేయదగినది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యిందు మూలముగా కాకినాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారికి, వారి సిబ్బందికి, వారి పనివారికి, చట్టములోని సెక్షను 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమివ్వడమైనది. అదే చట్టములోని ఉపసెక్షను 3 (సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు చట్టములోని సెక్షను 5-ఎ లో నిర్దేశించిన కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, కాకినాడ వారిని నియమించడమైనది.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి

తాలూకా : కాకినాడ

గ్రామము : సూర్యారావుపేట (కాకినాడ టౌన్)

సర్వే నం.	భూమియొక్క వివరము	అక్రమణదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు	తీసికొనుచున్న విస్తీర్ణము (సుమారు)
వార్డు నెం. 2 బ్లాకు నెం. 35 టి.ఎస్.నెం.1000/1బి	ప్రైవేటు	శ్రీ కె. కాంతారావు	ఎ-జ.అ. 0-1548
		మొత్తం :	0-1548

కలెక్టరు,
తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ.

భూ సేకరణ ప్రకటన

1923 సంవత్సరపు 38 వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టముచే సవరించబడిన 1894 సంవత్సరపు భూసేకరణ 1వ చట్టములో సెక్షను 4 క్రింద జారీ చేయబడిన ముసాయిదా ప్రకటన.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ తాలూకా, సూర్యారావుపేట గ్రామంలో వున్న క్రింది పెద్యూద్దు దాబాలు భూమిని కాకినాడ మున్సిపాలిటీ వారిచే వెడల్పు చేయు మా మెయిన్ రోడ్డుకు కలుపుటకు గాను ప్రజోపయోగము నిమిత్తము అవసరమై ఉన్నదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించుచున్నందున 1923 సంవత్సరపు 38వ చట్టము మరియు 1984 సంవత్సరపు 68వ చట్టముచే సవరించబడిన 1894 సంవత్సరపు 1వ భూసేకరణ చట్టములోని 4(1) వ సెక్షనుయొక్క నిబంధనలననుసరించి దీనికి సంబంధించిన యావన్మందికి నోటీసు జారీ చేయదగినది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యిందు మూలముగా కాకినాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వారికి, వారి సిబ్బందికి, వారి పనివారికి. చట్టములోని సెక్షను 4(2) నిబంధన క్రింద సంక్రమించిన అధికారములను నిర్వర్తించుటకై అధికారమివ్వడమైనది. అదే చట్టములోని ఉపసెక్షను 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరు వారు చట్టములోని సెక్షను 5-ఎ లో నిర్దేశించిన కలెక్టరు విధులను నిర్వర్తించుటకుగాను రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, కాకినాడ వారిని నియమించడమైనది.

షెడ్యూలు

జిల్లా : తూర్పుగోదావరి

తాలూకా : కాకినాడ

గ్రామము : సూర్యారావుపేట (కాకినాడ టౌన్)

సర్వే నం.	భూమియొక్క వివరము	అక్రమణదారుడు లేక భూమి యొక్క యజమాని పేరు	తీసికొనుచున్న విస్తీర్ణము (సుమారు)
వార్డు నెం. 2 బ్లాకు నెం. 35 టి.ఎస్.నెం.1000/1బి	ప్రైవేటు	శ్రీ కె. కాంతారావు	ఎ-జ.అ. 0-1548
		మొత్తం :	0-1548

కలెక్టరు,
తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ.

సాంఘిక సంక్షేమ శాఖ, ఒంగోలు

నోటిఫికేషన్

ఆర్.సి.నెం. A1/244-85 తేది: 8-5-85

ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులవారి కార్యాలయం, ప్రకాశం జిల్లా, ఒంగోలు.

ప్రకాశం జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖచే నడుపబడుచున్న వసతి గృహములలోను, రెసిడెన్షియల్ పాఠశాలలలోను అనాథ శరణాలయములలోను 1985-86 విద్యా సంవత్సరములో పని చేయుటకు నిమిత్తము ఈ దిగువ కనపరచిన ఉద్యోగములకు [మొదటి పట్టిక] అర్హులైన అభ్యర్థుల నుండి (పురుషులు మరియు స్త్రీలు) దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తుదారులు ప్రకాశంజిల్లావారైవుండాలి. దరఖాస్తు సేయగోరిన అభ్యర్థులు దిగువ ఇచ్చిన ప్రొఫార్మాలో [రెండవ పట్టిక] వివరములు పూర్తి చేసి ఉపసంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, ప్రకాశ భవనం, ఒంగోలు వారికి 20-5-85 తారీఖు సాయంత్రం 5 గంటలలోపుగా స్వయంగానైనా, పోస్టుద్వారానైనా పంపవచ్చును. పైన కనపరచిన తారీఖు తరువాత వచ్చిన దరఖాస్తులు నియామకము నిమిత్తం అంగీకరించబడవు.

ఇంటర్వ్యూ తేదీలు దరఖాస్తుదారులకు పోస్టుద్వారా తెలియపరచబడును.

మొదటి పట్టిక

క్ర. నెం.	ఉద్యోగము పేరు జీతము స్కేలు	ఖాళీల సంఖ్య OC	SC	BC-A	Total
1.	వంట మనుషులు	4	2	2	8
2.	కామాటీలు	2	1	1	4
3.	కాపలాదారులు	4	2	1	7
4.	వర్కర్లు	2	1	1	4
5.	స్వీపర్లు	1	1	—	2
	మొత్తము ఖాళీలు :	13	7	5	25

జీతం స్కేలు: అన్ని పోస్టులకు రు.290-5-340-10-425.

[సం.] అ. పాపారావు,
ఉపసంచాలకులు.
సాంఘిక సంక్షేమశాఖ, ఒంగోలు.

ప్రొఫార్మా [రెండవ పట్టిక]

దరఖాస్తు ఫారము నమూనా

1. అభ్యర్థి పూర్తి పేరు
   తండ్రి పేరు
2. జన్మస్థలము/గ్రామము
   తాలూకా/జిల్లా
3. తండ్రి లేక భర్త పేరు
4. కులము/మతము
5. పుట్టిన తేది
6. ఉద్యోగము పేరు
7. పూర్వ అనుభవము
8. ఎంప్లాయిమెంటు రిజిస్టరు నెంబరు

దరఖాస్తుదారుని సంతకము

గమనిక — దరఖాస్తుఫారముతోపాటు కులము, విద్యార్హతలు, పుట్టిన తేది తెలుపు ధృవీకరణ పత్రముల నకలీలను పంపవలయును. అట్లు పంపని దరఖాస్తుఫారములు ఇంటర్వ్యూకు పిలువబడవు.

రేషన్ కార్డులు పెరిగాయి బియ్యం కోటా తరిగింది

నిర్మల్, మే 13:

ఆదిలాబాద్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో రేషన్ కార్డుఉన్న వారికి సబ్సిడీ బియ్యం అ దడంలేదు. రేషన్ కార్డులు పెరిగేకొద్దీ సబ్సిడీ బియ్యంకోటా ఉగ్గు తోందని డీలర్లు ఫిర్యాదు చేస్తున్నారు. డీలర్ల ఫిర్యాదులు వాస్తవమేనని పౌర సరఫరాలశాఖ దృవపడింది.

నిర్మల్ తాలూకాలో పూర్వం 16430 ఆకుపచ్చ కార్డులుండేవి. ఆ సమయం ప్రభుత్వం 7 అరువేల క్వింటాళ్ళ సబ్సిడీ బియ్యం సరఫరా చేసేది. ఈ ఏడాది కొత్తగా మరో 7606 కార్డులు ఇచ్చారు. అయితే బియ్యం కోటాను ఆ రు వేల క్వింటాళ్ళ మంది 4800 కు తగ్గించారు. పెరిగిన కార్డులకు అనుగుణంగా బియ్యం కోటాను పెంచాల్సిందిపోయి తగించడం పౌర సరఫరాశాఖ డీలర్ల సవాల్ చేస్తున్నాయి. కొత్త కార్డులు దాదాపు ఎనిమిది వేలు పెరిగితే బియ్యం కోటాలో 1200 క్వింటాళ్ళు కోతపెట్టారు. ఈ పరిస్థితుల నడుమ నిర్మల్లో అనుపత్ర కార్డులున్న వారిని ప్రశ్నిస్తున్నారు.

వారందరికీ తాము బియ్యం సరఫరాచేయ లేకపోతున్నామని డీలర్లు వాపోతున్నారు. నిర్మల్ తాలూకాలో గతంలో 3413 మందుపత్ర కార్డులుండేవి. ఈ ఏడాది మరో 415 కొత్త కార్డులిచ్చారు. యా కార్డులమీద వత్కెర, పామాయిలు ఇవ్వాలి. తాలూకా నూనెకోటా 200 క్వింటాళ్ళు. అందువల్ల అందరికీ నూనె సరఫరా చేయడంలేదు. పప్పెర కోటా కూడా తక్కువగానేవుంది. కోటా తగ్గ డంవల్ల సబ్సిడీ బియ్యం కార్డు ఒక్కింటికి నాలుగు కిలోలు మాత్రమే యిస్తు న్నామని తహసీల్దార్ శ్రీ బషీర్ చెప్పాడు. కొత్త కార్డులవారికి ఈ నాలుగు కిలోలు కూడా యివ్వడంలేదన్నాడు.

తాలూకావారీగా లెక్కలు చేరీజూస్తే రేషన్ కార్డుల సంఖ్య పెరుగుతూ బియ్యం ఇతర చౌక సరుకుల కోటా తగ్గిస్తూ పోవడం స్పష్టమవుతోంది. ప్రభుత్వం సరుకుల కోటా తగ్గిస్తే రాయితీ చేయగలదని అధికారులు, డీలర్లూ తమను నిలదీసిన వారిని ప్రశ్నిస్తున్నారు.

కర్నూలు మంచినీటి సరఫరాకు ప్రాధాన్యం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, మే 13

పట్టణంలో ప్రజల మంచినీటి దప్పిక తీర్చేందుకు పారిశుద్ధ్య కార్యక్రమాలను శరవేగంతో కొనసాగించేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నట్లు కర్నూలు పురపాలక సంఘం చైర్మన్ శ్రీ దావూద్‌ఖాన్ తెలిపాడు.

శ్రీ దావూద్‌ఖాన్ ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ ప్రజాసేవయే తన ప్రధాన కర్తవ్యమని, తొలిసారిగా తాను చైర్మన్‌గా ఎన్నికలయినప్పుడు చేసిన వాగ్దానాలను ఇప్పుడు పూర్తిగా అమలు జరుపబడినట్లయిన్నాడు. తనకి చైర్మన్ పదవినుంచి తొలగించి శ్రీ కె. నాగిరెడ్డికి ఆ పదవిని కట్టబెట్టినా వలితం లేక పోయిందని ఆయన ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేకపోయారని శ్రీ ఖాన్ బాగ పండ్వంలో పేర్కొనటం జరిగింది.

గతంలో తాను చైర్మన్‌గా వున్నప్పుడు చేపట్టిన ప్రజోపయోగ కార్యక్రమాలను, పథకాలను శ్రీ నాగిరెడ్డి మూలకు నెట్టేశారని ఆయన చెప్పారు. ఆ పథకాలు, కార్యక్రమాలు ఇప్పుడు కొనసాగుతాయని కూడ ఆయన తెలిపాడు.

ప్రతిరోజూ ఉదయం 7 గంటలనుంచి 3 గంటలవరకు ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి తాను వార్డులన్నిటినీ తనిఖీ చేస్తున్నానని, ప్రజల సమస్యలను అక్కడికక్కడే, అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నానని చైర్మన్ తెలిపాడు.

ప్రతిపక్షవర్గానికి చెందిన కౌన్సిలర్లు అనే భేదభావం చూపకుండా తాను వారి వార్డుల్ని సైతం అభివృద్ధిపరచేందుకు అడుగుపర లక్షల రూపాయలతో ఒక పథకాన్ని చేపట్టినట్లు శ్రీ ఖాన్ తెలిపాడు.

స్థానిక శాసన సభ్యుడు శ్రీ రాం జూనాల్ చౌదరి, మునిసిపల్ కమీషనర్ శ్రీ రాజశేఖరన్, ఇంజినీర్ శ్రీ కేసారెడ్డి, పట్టణ ప్రముఖులు శ్రీ శివారెడ్డి, ఆరోగ్య పైద్యాధికారి శ్రీ కె. నాగిప్ప తనతో వార్డులన్నీ సర్వేచేస్తున్నారని శ్రీ ఖాన్ పేర్కొన్నాడు.

భటిండాలో పోలీసు అధికారి కాల్చివేత

భటిండా, మే 13

భటిండాపట్టణ మిని – సెక్రటేరియట్ సమీపాన డ్యూటీలోవున్న ఆసిస్టెంటు సబ్–ఇన్‌స్పెక్టరు శ్రీ గుడుబవన్‌సింగ్‌ను తీవ్రవాదులు కాల్చివేశారు. ఆ సిదుపు అతని రివాల్వర్లును లాక్కొని పారిపోయారు. నిందితుడు పోలీసు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

కలీనూనెలు అమ్మినందుకు శిక్ష

హైదరాబాదు, మే 13

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా జమ్మికుంట పట్టణంలో కలీనూనెలను అమ్ముతున్న లక్ష్మి ఆయిల్స్ దుకాణం యజమాని శ్రీ ఎ. వీరయ్యకు 6 నెలలు కఠిన శిక్ష, రు. 1000 జుల్మానా సు హుజూరాబాద్ మేజిస్ట్రేట్ విధించారు.

ఆట - పాట - మాట
లలితకళాదర్శిని

తంగిరాల జయశ్రీ నృత్య ప్రదర్శన

13 పనంబాలు నిండిన కుమారి ఎంతో చక్కగా భరతనాట్య ప్రదర్శన చేసింది. అని ప్రేక్షకులు ఎంతో మెచ్చుకున్నారు. కుమారి జయశ్రీ, శ్రీమతి కల్యాణి నేతృత్వంలో, ప్రదర్శన శక్షణ సాధనతో, నేర్పును సమకూర్చుకున్నారు.

"కాళి కౌతువం" అనే నూతన అంశముతో ప్రారంభించి, "సాధించవే" (జ్యాగయ్య - ఆరభి రాగం). నాట్యమాడుటలో జతులకు సరిపోయే నృత్యంతో ప్రదర్శించారు.

"బాల కనకమయ" (అఠానారాగం), దండాయుధపాణి పిరదిన దశావతార గేయం "కృష్ణ నీ బేగనే బారో" (యమునా కల్యాణి) మరో భజన్, బాలమురళీ కదన కుతూహల రాగం, పిటి అన్నిటిలోను తన నేర్పును కుమారి జయశ్రీ వెల్లడించారు.

శ్రీమతి వసంత గోపాలకృష్ణన్ గాత్ర సహకారం జయరాం మృదంగంపై, శ్రీ వి. కువ్వస్వామి వయలిన్‌పై, శ్రీ దత్తా వేణువుపై సహకరించి ప్రదర్శనను పూర్తి కట్టించారు.

నాట్య కత్తెల జంటనృత్యం

కుమారి మధుమతి, కుమారి పూర్ణశ్రీ

కళాసాగరం అధ్వర్యాన, నాట్యాచార్య దీపపు నెమ్మెలు చెమ్మెంలోలను జరిగిన నాట్యాలయ కుమారి ఉమాదేవి యువ కళాకారిణి కుమారి మధుమతి, కుమారి పూర్ణశ్రీ, రీసి హైస్కూలు ఆవరణలో భారత నాట్య ప్రదర్శన లయ తప్పని నృత్యం ఇచ్చారు. నుంచి ఆలియాయంతో ఇద్దరు ఒకరితో ఒకరు పోటీగా నృత్యం చేశారు.

కమాస్ రాగంలో "స్వామియై అలైక్షి వాడి" అనే తమిళ వర్ణం, పదరంగా అభినయించారు. త్రికాల పాద విన్యాసం జరిపారు. బాగున్నాయి.

శంకరాభరణరాగం పదం "దారి చూపుచున్నది" దర్బారి కన్నడరాగంలో మిరాభజన్, యమునా కల్యాణరాగంలో "కృష్ణనే పేనిబారో" లాల్గుడి జయరామన్ మోహన్–కళ్యాణిరాగ తిల్లానా, ప్రదర్శనలో అకర్షణలు.

గురు జయా పద్మనాభపిళ్ళ నట్టువాంగం బలంగా, శ్రీమతి గౌరి గాత్రం, శ్రీరామదాసు మృదంగం, వేణుగోపాల్ వయలిన్‌తో సహకారం నాట్య వ్యాఖ్యానం ప్రదర్శనకు మెరుగులు దిద్దాయి.

సాంస్కృతిక వ్యవహారాల డైరెక్టరు శ్రీ ఇ. వి. సుబ్బారావు, సర్టిఫికేట్ రాగం) నాట్య కళాకారులతో పంచాక్షరి శ్రీ జి. వి. సుబ్బారావు, కళాకారులను సత్కరించారు. గురువు నట్టువాంగం వహించారు. శ్రీ ఎస్. వి. రమణ మృదంగం, శ్రీమతి సుబ్బలక్ష్మి వయలిన్ శ్రీ లక్ష్మి సుబ్రహ్మణ్యం గాత్ర సహకారం ప్రదర్శనకు విచ్చేసారు.

ఆట - పాట - మాట
చిత్ర సమీక్ష

రగిలే గుండెలు

ప్రేమ – త్యాగం – పగ అనేవి మానవ ప్రవృత్తులలోగల సహజలక్షణాలు. అయితే వీటి తీవ్రతనుబట్టి, పరిణామాలు తీవ్రత అధారపడి వుంటుంది. ఈ మూడు లక్షణాలు గల స్వభావం కలిగిన వ్యక్తులు అరుదుగా వుంటారు. ఇలాంటి అరుదైన వ్యక్తులలో "రాధ" ఒకతె, ఈ రాధ అనే అమ్మాయి "రగిలే గుండెలు" అనే చిత్రంలోని ఒక పాత్ర. అలాచేసేమి, ఈ పాత్రచుట్టూ కథ ఎంతో రసవత్తరంగా నడుస్తుంది.

రాధ, విజయ్‌లు కాలేజి మిత్రులు. ఒకరి వొకరు ప్రేమించుకుని పెళ్ళి చేసుకోవాలనుకుంటారు. కాని రాధ తండ్రి దాసోజీరావుకు ప్రేమ వివాహాలు గిట్టవు. అతను మహా క్రూరుడు. తండ్రి క్రూరుడని తెలిసి రాధ, విజయ్ కోసం పెనుకులాడి పెళ్ళిపోతుంది. అప్పటికే ఆమె అతని ద్వారా గర్భవతి అయింది.

రాధకోసం విజయ్ బయలుదేరుతాడు. విజయ్ తల్లి రాధతోను, రాధ తండ్రి విజయ్‌తోను చెప్పిన అబద్ధాల వలనంగా అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయి. విజయ్, రాధను వివాహం చేసుకుంటాడు. విజయ్ తనను మోసం చేశాడని రాధ పగపడుతుంది. తన జీవితాన్ని నాశనం చేసిన విజయ్ కుటుంబాన్నికూడా నాశనం చేయాలనుకుంటుంది రాధ. అతని రోటలోనే బలిగా చేయదుంది. రాధను చూచిన విజయ్ తన నిర్దోషిత్వాన్ని చెప్పి దానికి వివరణ యత్నం చేస్తాడు. ఈ క్రమంలో కథ ఎన్నో మలుపులు తిరుగుతుంది. చివరకు నిజా నిజాలు వెల్లడైన తర్వాత, పగ తీర్చుకోవానికి ఒంటరిగా వచ్చిన రాధ, త్యాగమూర్తిగా తిరిగి ఒంటరిగానే వెళ్ళిపోతుంది.

రాధగా రాధిక, విజయ్‌గా మోహన్ బాబు, కారదగా ప్రభ, లాళ్ళపల్లి, త్యాగరాజు, మమత, శ్రీలక్ష్మి, సత్యనారాయణ, గిరిబాబు చక్కగా నటించారు. చక్రవర్తి సంగీతం బాగుంది. వి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వ ప్రతిభ వెల్లడైంది. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ఆంధ్రలో లక్ష్మీపిక్చర్స్ విడుదల.

– సి. ఎస్. బి.

'మొగల్లూరు అగ్గిపెట్టెల కర్మాగారం తరలింపు తగదు'

కనిగిరి, మే 11: కనిగిరితాలూకా మొగల్లూరులో 14 సంవత్సరాల క్రితం ఏర్పరచిన అగ్గిపెట్టెల కర్మాగారాన్ని తొలగించాలని కొన్ని పత్రికలలో వచ్చినవార్త పట్ల ఆ గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అనేకమంది పేదలకు ఈ ఫ్యాక్టరీద్వారా జీవనం కలుగుతోందని, దీనిని తరలించకుండటంలో రాజకీయాలేవో ఉన్నట్టు గ్రామస్థులు భావిస్తున్నారు. (క)

యునెస్కో కీలక సమావేశం

పారిస్, మే 13:

ఐక్యరాజ్య సమితి విద్యా, శాస్త్ర, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) కార్యవర్గం సమావేశం బర్కుడ ప్రారంభమైంది. 1986–87 సంవత్సరాల బడ్జెట్ గురించి, అమెరికా ఈ విరాళం నాలుగుకోట్ల 80 లక్షలడాలర్ల మేరకు తగ్గించడం వల్ల ఎర్పడిన లోటు పూడ్చవలసిన మార్గం గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

స్వచ్ఛంద విరాళాల ద్వారా, పొదుపు ద్వారా లోటును కోటి 80 లక్షల డాలర్లకు తగ్గించినట్టు "యునెస్కో" అధికారులు చెప్పారు. "యునెస్కో" సభ్యదేశాల సంఖ్య 160.

కార్యవర్గంలో భారతదేశం ప్రతినిధిగా వున్న శ్రీ టి. యస్. కేశ్ మాట్లాడుతూ శ్రీమతి గాంధీ హత్యకంగా లేకపోయినా ప్రస్తుత ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ ఆమె విధానాలను కొనసాగిస్తారని హామీ ఇచ్చాడు.

శ్రీమతి గాంధీకి శ్రద్ధాంజలి

యునెస్కో కార్యవర్గం భారత ప్రధాని శ్రీమతి గాంధీకి శ్రద్ధాంజలి ఘటించింది. యునెస్కో ఒక మిత్రురాలిని, మద్దతు దారుని కోల్పోయిందని, కార్యవర్గ అధ్యక్షుడు శ్రీ పాట్రిక్, కె. సెడ్డా అన్నాడు.

తోలుబొమ్మలాట

తోలు బొమ్మలాట ఒక లలితకళ. కొన్ని బృందాలు మనగర్ గ్రామాలలో ప్రదర్శనలిస్తూ, ప్రజలను రంజింప చేస్తున్నాయి. కొటువుకొండ అంజనేయులు బృందం ప్రఖ్యాతి చెందింది. అతని కుటుంబీకులు. అందరూ కృషి చేస్తారు. శివ బుధ రంగ మండపంలో "మైరావణ చరిత్రను" ప్రదర్శించారు. తెల్లని తెరపై రంగురంగుల తోలు బొమ్మలను, చిన్న చేతిగ్రర్రెలతో ఇటు అటు కదిలిస్తారు. గంభీర కంఠంతో తెర వెనుకనుండి హార్మోనియం తబలా సహకారంతో చక్కగా పాడారు. అ. ప్ర. నటమండలి కులపతి శ్రీ ఎస్. కృష్ణ కళాకారులను సన్మానించారు.

శ్రీమతి ఉషా గాయత్రి కూచిపూడి నృత్య ప్రదర్శన

ఇటీవల రాష్ట్ర విధాన సభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ జి. నారాయణరావును సన్మానించుటకు ఒక సభను కిన్నెర అర్ట్ థియేటర్స్ శ్రీ త్యాగరాజ సదనంలో ఏర్పాటు చేసింది. కిన్నెర అధ్యక్షులు శ్రీ ఎం. వి. నారాయణరావు శ్రీ జి. నారాయణరావుకు దుశ్శాల్వ కప్పి సాంప్రదాయంగా సత్కరించారు.

కుమారి కె. సాధన కథక్ నృత్య ప్రదర్శన జరిగింది. శ్రీమతి ఉషా గాయత్రి కూచిపూడి నృత్య ప్రదర్శన ఈ సభకు కలికితురాయి. శాస్త్రీయ సరి పక్వంగల నర్తకి పండితుల రసికులను అట్టే మైమరిపించారు.

"అలదులు కురియగ అదనాజే" కులుకక నడవరో కొమ్మలారా" బ్రహ్మనందిగిన పాదము" మొదలైనవి అభినయించారు. డా. సి. నారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి శ్రీనివాసన్ నట్టువాంగం చేశారు. శ్రీ కృష్ణమూర్తి గాత్ర సహకారం. శ్రీ మురళీధర్ వేణువు శ్రీ వారణాసి మృదంగం, రాధాకృష్ణ వయలిన్‌పై సహకరించారు.

కుమారి అనూరాధ కూచిపూడి

అన్నమాచార్య భావనవాహిని విద్యార్థిని రాధ గానయోగి శ్రీ కుణ చిత్రాలయంలో ఈ మాసం నుండి అధ్యయనంలో శ్రీ అన్నమాచార్యుల 511 వ జయంతోత్సవం శ్రీ త్యాగరాయ సదనంలో జరిగింది. శ్రీ పిట్టూరి వేంకటేశ్వరరావు ప్రోత్సాహిస్తారు. అన్నమాచార్య భావనవాహిని విద్యార్థులు కొన్ని సంకీర్తనలను ఆలపించారు.

ముఖ్య అతిథి డా. సి. నారాయణ రెడ్డి ఇంకా పాల్గొన్న వ్యక్తులు వంటి తులసి దుశ్శాల్వతో, పూలదండతో సత్కరించారు

అయిదుగురు, కుమారి కోమలాయుడు శిష్యురాలు కుమారి తొన్నలగడ్డ అనురాధ కూచిపూడి ప్రదర్శన పండిత పామరులకు హృదయ స్పందన కలిగించింది.

"నలుకక నడవరో కొమ్మలారా" అతిసౌందర్యమైన అంశం, "ఏలుకు తేనియల తల్లి పవ్వళించెను. అంశంలో అభినయం చొన్నత్వాన్ని అందుకుంది.

శ్రీ మహంకాళి మోహన్ నట్టువాంగం

కుమారి తొన్నలగడ్డ అనూరాధ

శ్రీమతి సీతామహాలక్ష్మి గాత్ర సహకారము, రాగరాజ వేణువు. సత్యనారాయణ వీణ, శర్మ మృదంగం చేయగా కుమారి ప్రదర్శనకు మెరుగులద్దారు.

– వాసు

తృటిలో తప్పిన మరో బాంబుల ప్రేలుడు

చండీగఢ్, మే 13:

హోస్పూర్‌లో ఒకహ్యాండ్ బ్యాగ్‌లో శుక్రవారం నాడు అతివాదులు పెట్టిన బాంబును సకాలంలో కనుగొనడంతో అనేక మంది ప్రయాణికుల ప్రాణాలు బిల్చాయి.

ట్రాన్సిస్టర్ రేడియోవుంచిన బాంబును సైన్యానికి చెందిన నిపుణులు నిరపాయం కారం చేశారు.

హోస్పూర్ బస్‌స్టాండులో ఒక హ్యాండ్ బ్యాగ్ పెట్టిన వల్ల శుక్రవారంనాడు ముగ్గురు మరణించారు. 16 మంది గాయపడ్డారు. మరణించినవారిలో ఒకరు తీవ్రవాది అని అనుమానిస్తున్నారు. ఈ సంఘటన ఆర్వాత హోస్పూర్ పట్టణంలో కన్పిస్తే కాల్చివేత తత్తర్వు జారీ చేశారు.

కాలుజారి బావిలోపడి బాలుని దుర్మరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13:

కాళ్ళు మోహం కడుక్కోవటానికి వెళ్ళి బావిలో కాలుజారిపడి పదుమాల గేళ్ళ బాలుడు దుర్మరణం పాలయినాడు.

ఈ దుర్ఘటన పంజేశ్వర ఖజూర్‌లోని హనుమాన్ దేవాలయం సమీపంలో జరిగింది.

శ్రీనివాస్ (14) తన బాబాయితో కలిసి దేవాలయం ఎదురుగా వున్న బావిలో కాళ్ళు కడుక్కోవటానికి దిగాడని ఆ సమయంలో కాలు జారిపడి నీళ్ళలో మునిగిపోయాడని పోలీసులు పేర్కొన్నారు. శ్రీనివాస్ తండ్రి వీరయ్య వివాహాది శుభకార్యాలలో వంటలు చేసే వ్యక్తి అని, గురువారం రాత్రి గడ్డి అన్వేషణలో వో పెళ్ళిలో వంటలు చేసేందుకు కొడుకుని తీసుకొని వచ్చాడని. అలాగే నేటి ఉదయం ఈ దుర్ఘటన జరిగిందని కూడా పోలీసులు తెలిపారు.

Godrej Godrej

ప్రతి ఇంటా హృదయ పూర్వకమైన స్వాగతం పొందే రిఫ్రిజిరేటర్

రిఫ్రిజిరేటర్ల విషయం అలోచిస్తే, చాలా మంది మాదిరిగా మీరు కూడా గోడ్రెజ్‌కే విశ్వసిస్తారు. అ పేరే మీకు ముందుగా స్ఫురిస్తుంది.

- ఎప్పుడూ తుప్పు పట్టని, చీటలు వేయని, పెచ్చులు లాలనట్టి, దృఢమైన ఉక్కుతో చేయబడిన, పెట్రియస్ ఎనామిలింగలతో వేలి గోడలుగల ఏకైక రిఫ్రిజిరేటర్.
- దృఢమైనవి ఒక పీసు అల్యూమినియం షెల్వులు. తుప్పు పట్టనవి, ఆరోగ్యకరమైనవి.
- కూరగాయలు, పండ్లు అధికంగా నిల్వ చేసుకొనటానికి విశాలమైన స్థలం గలిగినది.
- అత్యధిక వోల్టేజి హెచ్చుతగ్గులను తట్టుకొని (150 V నుంచి 260 V వరకు) కంప్రెసర్. అందువలన దీనికి వోల్టేజ్ స్టేబిలైజర్ అవసరం లేదు. ఫలితం మీకు రూ.400/- మైగా పొదుపు.

పై సౌకర్యములతో పాటు గోడ్రెజ్ వారి విక్రయానంతరం సేవ మీరు తలంచే ఏ మూలనున్నా సరే లభిస్తుంది.

గోడ్రెజ్ రిఫ్రిజిరేటర్

ఉన్నతమైన సాంకేతిక ప్రమాణాలు..... కలకాలం నిలిచే విలువలు.

పి. టిజుల్ రెడ్డి & సన్స్: * ఏలూరు రోడ్, గవర్నరుపేట, విజయవాడ, ఫోన్: 73458. * బ్రిడ్జ్‌రోడ్ నెల్లూరు. ఫోన్: 3228. * స్టేషన్ రోడ్ బైపాస్ పేట, గుంటూరు, ఫోన్: 20253 * నేలపాటి రోడ్, తిరుపతి. ఫోన్: 2404. * ప్రకాశం హైరోడ్, చిత్తూరు, ఫోన్: 3042. * బ్రిడ్జ్ రోడ్, ఒంగోలు, ఫోన్: 2417.

కృష్ణా ఏజన్సీస్. బందర్ రోడ్, విజయవాడ, ఫోన్: 72217.

వరదన్ ఏజన్సీస్: * హెచ్.ఓ. సంపత్ రోడ్, రాజమండ్రి. ఫోన్: 4685 * మెయిన్ రోడ్, కాకినాడ, ఫోన్: 4806, * మెయిన్ రోడ్, విశాఖపట్నం, ఫోన్: 62175 * బ్రిడ్జ్ రోడ్, శ్రీకాకుళం. ఫోన్: 356, * ఎం.జి. రోడ్, విజయనగరం. ఫోన్: 3160. * బజార్ పేట ఏలూరు. ఫోన్: 414 * పి.వి. రోడ్, పీలేరు. ఫోన్: 2327. * బైపాస్ రోడ్, ఖమ్మం, ఫోన్: 8285, * జి.పి.ఎస్. రోడ్, వరంగల్, ఫోన్: 3212 * కళ్యాణ్ కాంప్లెక్స్, ఆర్.పి. రోడ్, తణుకు * ఎం.జి. రోడ్, కొత్తగూడెం.

* రాయల్ ప్రోడక్ట్స్, 10/143, మంచి బజార్. గుంతకల్. ఫోన్: 234, 5 & 6 మున్సిపల్ షాప్స్, మెయిన్ రోడ్, ఆదోని. * లక్ష్మి ఇంజనీరింగ్ కంపెనీ., సూపర్ రోడ్, అనంతపూర్, ఫోన్: 2241. * శ్రీ బద్రినారాయణ ఏజన్సీస్, ఎస్.ఎస్.ఎఫ్. స్ట్రీట్, కడప. ఫోన్: 2661. * రామకృష్ణ ఏజన్సీస్. శేషాలయం స్ట్రీట్, ప్రొద్దుటూరు ఫోన్: 2767. * పద్మా ఏజన్సీస్, బ్రిడ్జ్ రోడ్, కావలి. ఫోన్: 161. * అసంట్ ఏజన్సీస్, మచ్చర్లపురం, కరీంనగర్ ఫోన్: 2804. * ఉదయ ఎంటర్ ప్రైజెస్, ప్రకాశం బజార్. నల్లగొండ ఫోన్: 446 దయానందమెకానికల్ ఏజన్సీ. గాంధి చౌక్. విజయవాడ. ఫోన్: 170. * శ్రీ రామ కాలిజ ఏజన్సీస్. ఎం.జి. రోడ్, అదిలాబాద్. ఫోన్: 469. * మంచిర్యాల్ ఏజన్సీస్. ఎస్ బి సి ఎదురుగా మెయిన్ బజార్. మంచిర్యాల ఫోన్: 489. * మునుగర్ మెడిసినస్ & బ్రదర్స్. పార్క్ రోడ్, ఒంగోలు. ఫోన్: 21914. శ్రీనివాస కాంప్లెక్స్ పద్మావతి బజార్, మహబూబ్‌నగర్, ఫోన్: 2419.

నేడే చూడండి! నేడే చూడండి!

రోజూ 3 ఆటలు

సుదర్శన్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాద్ 2.00 6.00 9.00

కోహినూర్ 70 ఎంఎం డిలక్సు నగర్ 3.00 6.45 9.45

ప్రశాంత్ నిజాంపేట్ | మీరాడిలక్స్ ఎ/సి హైదరాబాద్ 2.00 6.00 | శోభన దాలమూర్ 9.00 | రాధిక కాప్రా

సత్యం 70 ఎంఎం ఆమీర్‌పేట | శ్రీదేవి ఎ/సి నిలకలగూడ 2.45 6.45 | సరళి అల్వాల్ | కృష్ణచిత్రమందిర్ పుష్పక్ 9.30

శ్రీనివాస రామసుబ్బారావుపేట | వెంకటేశ్వర్ పటాన్‌చెరు | సీతారాం వరంగల్ | వెంకట్రాం వరంగల్ | అశోక్ మామునూరు

సరళి ఖమ్మం | రాజరాజేంద్ర విజయవాడ | నటరాజ్ విజయవాడ | శ్రీనివాస మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగ్: రోజూ ఉ॥ 11 గం. నుండి సా. 1 గం., మరల మరియు సా. 4 గం. నుండి 5 గం. వరకు.